

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే

పత్రిక

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా అన్నమయ్య జిల్లా : సంపుటి : 251 | మంగళవారం 03 నవంబర్ 2026 | పేజీలు 8 | వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar



చంద్రబాబు వచ్చాక ఏపీని బీహార్‌లా మార్చేశారు: విడదల రజని

- ఏపీలో జంగిల్ రాజ్ పాలన నడుస్తోందని విడదల రజని ఆరోపణ
- కూటమి ప్రభుత్వం వైసీపీ నేతలపై దాడులు చేస్తోందని విమర్శ
- పోలీసుల అండతో టీడీపీ నేతలు బి-ఫారాలు చించేశారని ఆరోపణ

2

ఏపీ రెండు రకాల వైపరీత్యాలతో సతమతమవుతోంది..

- తక్షణమే సాయం అందించండి: కేంద్రబృందంతో చంద్రబాబు
- అర్నబ్ తుపాను నష్టం అంచనా వేసేందుకు ఏపీలో పర్యటిస్తున్న కేంద్రబృందం
- కేంద్రబృందంతో సమావేశమైన సీఎం చంద్రబాబు
- అర్నబ్ తుపాను వల్ల ప్రాథమికంగా రూ.4,526 కోట్ల నష్టం వాటిల్లినట్టు చంద్రబాబు వెల్లడి
- రాష్ట్రానికి త్వరితగతిన సాయం అందించాలని కేంద్ర బృందానికి సీఎం విజ్ఞప్తి
- ఒకవైపు కరవు, మరోవైపు తుపానులతో ఏపీ ఇబ్బందులు పడుతోందని వెల్లడి



అర్నబ్ తుపాను కారణంగా రాష్ట్రానికి ప్రాథమిక అంచనాల ప్రకారం రూ.4,526 కోట్ల మేర నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. తుపాను నష్టాన్ని అంచనా వేసేందుకు రాష్ట్రంలో పర్యటిస్తున్న కేంద్ర బృందంతో సోమవారం ఆయన సమావేశమై పరిస్థితిని వివరించారు. ఈ కష్టకాలంలో కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రాష్ట్రాన్ని ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తుపాను సమాచారం అందిన వెంటనే స్పందించి, నష్టాన్ని అంచనా వేయడానికి వచ్చిన కేంద్ర బృందానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ), ఆధునిక టెక్నాలజీని సమర్థంగా ఉపయోగించుకోవడం వల్లే ప్రాణనష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగాం. తుపాను నష్టంపై ప్రాథమిక నివేదికను వెంటనే కేంద్రానికి పంపించాం" అని తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఒక విచిత్రమైన పరిస్థితిని ఎదుర్కొంటోందని, ఒకవైపు రాయలసీమలో ఎల్ నినో వంటి తీవ్ర కరవు పరిస్థితులు

- మిగతా2లో...



రాప్తాడు దాడిలో గాయపడిన బాలిక ఆరోగ్యంపై మంత్రి లోకేశ్ కీలక అప్‌డేట్

- రాప్తాడు దాడిలో గాయపడిన బాలిక ఆరోగ్యంలో పురోగతి ఉందన్న ఎంత్రి లోకేశ్
- స్పృహలోకి వచ్చిన బాలికను తల్లి పరామర్శించిందని వెల్లడి
- సాయంత్రం వెంటిలేటర్ తొలగించే అవకాశం ఉందని డాక్టర్లు చెప్పినట్లు వెల్లడి
- వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతుందని మంత్రి పోస్ట్
- స్నేహితురాలు లక్ష్మికి కూడా ఆసుపత్రిలో చికిత్స అందుతోందని వెల్లడి

2

మురసు తుపానుపై పవన్ కల్యాణ్ సమీక్ష..

- అధికారులకు కీలక ఆదేశాలు
- జిల్లాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం
- అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ సీఎం ఆదేశం
- లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచన
- విద్యుత్, తాగునీటి పునరుద్ధరణకు తక్షణ చర్యలు చేపట్టాలన్న పవన్

2





'మురసు' తుపాను ప్రభావం తిరుమలలో భక్తుల కోసం టీటీడీ ముందస్తు చర్యలు

- బంగాళాఖాతంలో 'మురసు' తుపాను
- తిరుమలలో టీటీడీ ఉన్నతస్థాయి సమీక్ష
- భక్తులకు అసౌకర్యం కలగకుండా పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని ఆదేశం
- త్వరిత దర్శనం, అన్నప్రసాదానికి అంతరాయం లేకుండా చర్యలు
- ఘాట్ రోడ్లలో భద్రత పెంపు, ప్రత్యేక అప్రమత్తతకు సూచన
- అన్ని విభాగాల సమన్వయంతో పని చేయాలని అధికారులకు దిశానిర్దేశం



మురసు తుపాను ప్రభావంతో తిరుమలలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ యంత్రాంగం పటిష్ఠమైన ముందస్తు చర్యలు చేపట్టింది. భక్తుల భద్రత, సౌకర్యమే ప్రథమ ప్రాధాన్యమని, దర్శనం నుంచి అన్నప్రసాదం వరకు ఎక్కడా లోటుపాట్లు రాకుండా చూడాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలో గల సుధర్మ సమావేశ మందిరంలో ఆయన వివిధ విభాగాల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, పలు కీలక సూచనలు జారీ చేశారు.వర్షాల కారణంగా భక్తులు ఇబ్బంది పడకుండా, సాధ్యమైనంత వరకు క్యూలైన్లు కాంప్లెక్స్‌ల లోపలే ఉండేలా చూడాలని, త్వరితగతిన దర్శనం కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. వర్షం వల్ల అన్నప్రసాద వితరణకు ఆటంకం కలగకుండా అవసరమైన చోట్ల టార్పాలిన్లు ఏర్పాటు చేసి, నిరంతరాయంగా భక్తులకు ఆహారం అందించాలని సూచించారు. వసతి గదులు, కంపార్ట్‌మెంట్లలో బస చేసిన భక్తులు

- మిగతా2లో...

ఎన్నికల సంఘం అధికార పార్టీకి కొమ్ముకాయడం దారుణం: జగన్

- పులివెందులలో 70 బూత్‌లలో ఏజెంట్లను తరిమేశారని ఆరోపణ
- 4 బూత్‌లలో రీపోలింగ్ పెట్టడం కంటితుడుపు చర్య అని విమర్శ
- ఎన్నికల అక్రమాలపై న్యాయపోరాటం చేస్తామని స్పష్టం



2




రీపోలింగ్ అన్ని కేంద్రాల్లో నిర్వహించాలి

-చంద్రబాబు ప్రభుత్వంపై ఏపీసీసీ చీఫ్ షర్మిల తీవ్ర విమర్శలు
-ఎన్నికల్లో భారీగా రిగ్గింగ్, దౌర్జన్యాలకు పాల్పడ్డారని ఆరోపణ
-రిగ్గింగ్‌లో చంద్రబాబు సౌత్ బీహార్‌ను మించిపోయారని వ్యాఖ్య
-అక్రమాలు జరిగిన చోట రీ-పోలింగ్ నిర్వ హించాలని ఈసీకి డిమాండ్
-దోషులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

2

ఏపీ తీరం వైపు 'మురసు'.. పోర్టుల్లో పెను ప్రమాద హెచ్చరికలు..

- దక్షిణ కోస్తాలో రెడ్ అలర్ట్
- మురసు' తుపానుతో కోస్తాంధ్ర అలజడి
- నిజాంపట్నం, వాడరేవు పోర్టులకు 10వ నంబర్ ప్రమాద హెచ్చరిక
- ఒంగోలు సమీపంలో తీరం దాటనున్న తీవ్ర తుపాను
- బాపట్ల సహా పలు జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించిన ప్రభుత్వం
- రైళ్లు, విమాన సర్వీసులపై తీవ్ర ప్రభావం



2

ఏపీ రెండు రకాల వైపరీత్యాలతో సతమతమవుతోంది..

-మొదటిపేజీ తరువాయి

కోస్తా ప్రాంతం వరుస తుపానులతో అతలాకుతలమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అర్నబ్ తుపాను మిగిల్చిన నష్టం నుంచి కోలుకోకముందే 'మురను' రూపంలో మరో తుపాను ముప్పు పొంచి ఉందని గుర్తుచేశారు. తుపాను ప్రభావంతో వ్యవసాయ, ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని సీఎం వివరించారు. ముఖ్యంగా కొబ్బరి, అరటి తోటలు పూర్తిగా నేలమట్టమయ్యాయని తెలిపారు. కరవును తట్టుకునేందుకు రాయలసీమ రైతులను ఉద్యాన పంటల వైపు ప్రోత్సహిస్తుంటే, ఇప్పుడు ఆ పంటలు కూడా తుపానుల బారిన పడటం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఆక్వా కల్చర్ రంగానికి కూడా భారీ నష్టం వాటిల్లిందని, మత్స్యకారుల పడవలు ధ్వంసమయ్యాయని పేర్కొన్నారు. విద్యుత్, రహదారులు వంటి మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. గతంలో హుద్ హుద్, తిత్లీ, మొంథా వంటి తుపానులు కూడా రాష్ట్రాన్ని ఆర్థికంగా దెబ్బతీశాయని ప్రస్తావించారు. ప్రస్తుతం 7 వేల మంది సిబ్బందితో విద్యుత్ పునరుద్ధరణ పనులను యుద్ధప్రాతిపదికన చేపడుతున్నామని, సహాయక చర్యలను ఆర్టీజీఎస్ ద్వారానే పర్యవేక్షిస్తున్నామని సీఎం వివరించారు. కేంద్ర బృందం త్వరితగతిన తమ సిఫార్సులను కేంద్రానికి అందించి, రాష్ట్రానికి నష్టపరిహారం అందేలా చూడాలని కోరారు. కేంద్రం అందించే సత్వర సాయం, ఈ కష్టకాలంలో రాష్ట్రానికి ఎంతో ఊరటనిస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు.

'మురసు' తుపాను ప్రభావం: తిరుమలలో భక్తుల కోసం టీటీడీ ముందస్తు చర్యలు

-మొదటిపేజీ తరువాయి

సురక్షితంగా ఉండేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. భారీ వర్షాల వల్ల విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడే అవకాశం ఉన్నందున, విద్యుత్, ఇంజినీరింగ్ విభాగాల అధికారులు పూర్తి అప్రమత్తతతో ఉండాలని, ఏవైనా సమస్యలు తలెత్తితే తక్షణమే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఘాట్ రోడ్ల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని వెంకయ్య చౌదరి సూచించారు. వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడే లేదా చిన్న రాళ్లు జారిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ నిరంతరం వర్యవేక్షణ జరపాలని తెలిపారు. అప్, డౌన్ ఘాట్ రోడ్లలో భద్రతా చర్యలను మరింత పటిష్ఠం చేయాలన్నారు. వర్షం కారణంగా నడక మార్గాల్లో, ఆలయ పరిసరాల్లో భక్తులు జారిపడి గాయపడే అవకాశం ఉన్నందున, వైద్య బృందాలను సిద్ధంగా ఉంచాలని, వారికి తక్షణమే ప్రథమ చికిత్స అందించేలా చూడాలని చీఫ్ మెడికల్ ఆఫీసర్‌కు సూచించారు. భక్తుల యాత్ర సురక్షితంగా, సులభంగా సాగేలా చూసేందుకు అన్ని విభాగాలు పరస్పర సమన్వయంతో ఒక బృందంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారిని దర్శించుకుని, క్షేమంగా తమ స్వస్థలాలకు తిరిగి వెళ్లేలా చూడటమే మనందరి బాధ్యత అని ఆయన గుర్తుచేశారు. ఈ సమావేశంలో టీటీడీ చీఫ్ ఇంజినీర్ మనోహరం, ఎస్ఇ వేణుగోపాల్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కుసుమకుమారి, అన్నప్రసాదం డివ్యూటీ ఈవో రాజేంద్ర తదితర అధికారులు పాల్గొన్నారు.

ఏపీ తీరం వైపు 'మురసు'.. పోర్టుల్లో పెను ప్రమాద హెచ్చరికలు..

-మొదటిపేజీ తరువాయి

బంగాళాఖాతంలో ఏర్పడిన 'మురసు' తీవ్ర తుపాను ఆంధ్రప్రదేశ్ తీరం వైపు వేగంగా దూసుకొస్తుండటంతో అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. తుపాను తీవ్రతను సూచిస్తూ కోస్తాంధ్రలోని ప్రధాన ఓడరేవుల్లో ప్రమాద హెచ్చరికలను జారీ చేశారు. ముఖ్యంగా, బాపట్ల జిల్లాలోని నిజాంపట్నం, వాడరేవు ఓడరేవుల్లో అత్యంత తీవ్రతను సూచించే 10వ నంబర్ ప్రమాద హెచ్చరికను ప్రదర్శించారు. అదేవిధంగా, మచిలీపట్నం పోర్టులో 9వ నంబర్, కృష్ణపట్నం పోర్టులో 8వ నంబర్ సిగ్నల్స్ జారీ చేశారు. విశాఖపట్నం, భీమునిపట్నం, గంగవరం, కాకినాడ, కళింగపట్నం ఓడరేవుల్లో 3వ నంబర్ హెచ్చరికలను కొనసాగిస్తున్నారు. గత 6 గంటలుగా ఈ తుపాను గంటకు 10 కిలోమీటర్ల వేగంతో వశ్చిమ-వాయవ్య దిశగా కదులుతోంది. సోమవారం మధ్యాహ్నం నాటికి ఇది నెల్లూరుకు 100 కి.మీ, కావలికి 120 కి.మీ, ఒంగోలుకు 160 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, సోమవారం (నవంబర్ 2) అర్ధరాత్రి నుంచి మంగళవారం (నవంబర్ 3) తెల్లవారుజాము మధ్యలో నెల్లూరు-నరసాపురం మధ్య ఒంగోలు సమీపంలో ఈ తీవ్ర తుపాను తీరం దాటే అవకాశం ఉంది. ముఖ్యంగా, ఒంగోలుకు దక్షిణం వైపున ఇది తీరం దాటుతుందని వాతావరణ నివేదికలు చెబుతున్నాయి. తీరం దాటే సమయంలో గంటకు 100 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో ప్రచండ గాలులు వీస్తాయని, గరిష్ఠంగా గంటకు 120 కిలోమీటర్ల వేగాన్ని కూడా అందుకోవచ్చని అధికారులు హెచ్చరిస్తున్నారు. తుపాను నేపథ్యంలో ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యలు చేపట్టింది. బాపట్ల జిల్లాలో మంగళవారం (నవంబర్ 3) పాఠశాలలు, కళాశాలలకు కలెక్టర్ సెలవు ప్రకటించారు. సూర్యలంక బీచ్‌ను మూసివేసి, పర్యాటకులు, స్థానికులు ఎవరూ అటువైపు వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేశారు. ఇదే తరహాలో ఎన్టీఆర్, పల్నాడు, నెల్లూరు జిల్లాల్లోనూ విద్యాసంస్థలకు సెలవులు ఇచ్చారు. సహాయక చర్యల కోసం బాపట్లలో 9281413774, గుంటూరులో 9440827526 నంబర్లతో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశారు. తుపాను ప్రభావంతో పలు రైళ్లు, విమాన సర్వీసులు రద్దయ్యాయి. ముఖ్యంగా విజయవాడ-గూడూరు, తెనాలి-రేపల్లె మార్గాల్లో పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు రైల్వే శాఖ ప్రకటించింది. విజయవాడ, భోగాపురం విమానాశ్రయాల నుంచి రాకపోకలు సాగించాల్సిన అనేక విమాన సర్వీసులను కూడా నిలిపివేశారు. కోస్తాంధ్ర, ఉత్తర తమిళనాడు ప్రాంతాలకు రెడ్ అలర్ట్ జారీ చేసిన అధికారులు, లోతట్టు ప్రాంతాలు 1 నుంచి 1.5 మీటర్ల మేర ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనవసర ప్రయాణాలు మానుకోవాలని సూచించారు.

ఎన్నికల సంఘం అధికార పార్టీకి కొమ్ముకాయడం దారుణం: జగన్

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర ఎన్నికల సంఘం ముఖ్యమంత్రి చంద్రబాబుకు తొత్తుగా మారిందని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌లో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన అక్రమాలే ఇందుకు నిదర్శనమని ఆయన 'ఎక్స్' వేదికగా విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన వ్యవస్థే అధికార పార్టీకి కొమ్ముకాయడం దారుణమని ఆయన మండిపడ్డారు.(పులివెందులలో 80 పోలింగ్ బూత్‌లకు గాను 70 చోట్ల తమ పార్టీ ఏజెంట్లను టీడీపీ గూండాలు అడ్డుకున్నారని జగన్ ఆరోపించారు. పోలీసుల సహకారంతోనే బయట ప్రాంతాల నుంచి వచ్చిన వారు దాడులకు పాల్పడి, తమ ఏజెంట్లను బూత్‌ల నుంచి బయటకు లాగేశారని తెలిపారు. ఓటర్ల స్లిప్పులు లాక్కొని, బూత్‌లను ఆక్రమించి రిగ్గింగ్, సైక్లింగ్‌కు పాల్పడ్డారని, వీటికి స్పష్టమైన వీడియో ఆధారాలున్నాయని పేర్కొన్నారు. అయితే, 70 బూత్‌లలో అక్రమాలు జరిగితే, కేవలం 4 బూత్‌లలో మాత్రమే రీపోలింగ్‌కు ఆదేశించడం దారుణమని జగన్ అన్నారు. ఇది ప్రజలను మభ్యపెట్టే కంటితుడుపు చర్య కాదా అని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి వాటిని స్వేచ్ఛాయుత ఎన్నికలు అంటారా? అంటూ ఎన్నికల సంఘం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ తరహా ఘటనలు కేవలం పులివెందులకే పరిమితం కాలేదని, రాష్ట్రవ్యాప్తంగా జరిగాయని జగన్ తెలిపారు. కడప, తిరుపతి, కర్నూలు, గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం కార్పొరేషన్లతో పాటు మాచర్ల, కుప్పం, పుత్తూరు, నంద్యాల వంటి అనేక మున్సిపాలిటీల్లోనూ అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఈ అక్రమాలపై న్యాయపోరాటం చేస్తామని... గెలుపు ఆలస్యమైనా అంతిమంగా న్యాయం, ధర్మమే గెలుస్తాయని ఆయన పునరుద్ఘాటించారు.

రీపోలింగ్ అన్ని కేంద్రాల్లో నిర్వహించాలి:

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో అధికార కూటమి భారీ ఎత్తున రిగ్గింగ్, దౌర్జన్యాలకు పాల్పడిందని, ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఆమె ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. "రిగ్గింగ్ అనే పదానికి కూటమి ప్రభుత్వం కొత్త నిర్వచనం ఇచ్చింది. రిగ్గింగ్ చేయడంలో చంద్రబాబు సౌత్ బీహార్‌ను మరిపించారు. ప్రజల్లో మద్దతు లేక, ఓటమి భయంతోనే బూత్ క్యాప్చరింగ్, దొంగ ఓట్లతో గెలవాలని చూడటం సిగ్గుచేటు" అని షర్మిల విమర్శించారు. ఎన్నికల సంఘాన్ని బానిసగా చేసి, ప్రజల తీర్పును అపహాస్యం చేశారని, ఇది దేశ ఎన్నికల చరిత్రలోనే ఒక చీకటి అధ్యాయమని ఆమె అభివర్ణించారు. ఒకవైపు పారదర్శకత అని నీతులు చెబుతూ, మరోవైపు అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఎన్నికల వ్యవస్థను శాసించడం ఎలాంటి ప్రజాస్వామ్యమని షర్మిల ప్రశ్నించారు. ప్రశాంత వాతావరణంలో కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా భయానక పరిస్థితుల్లో, దాడులు, దౌర్జన్యాల మధ్య ఎన్నికలు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమాలపై రాష్ట్ర ఎన్నికల సంఘం తక్షణమే స్పందించాలని షర్మిల డిమాండ్ చేశారు. బూత్ క్యాప్చరింగ్, దొంగ ఓట్లు, దౌర్జన్యాలు జరిగినట్లు వీడియో ఆధారాలు ఉన్న ప్రతి పోలింగ్ కేంద్రంలో వెంటనే పోలింగ్ రద్దు చేసి, రీ-పోలింగ్ నిర్వహించాలని కోరారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లోని వెబ్‌కాస్టింగ్, సీసీటీవీ ఫుటేజ్‌లను నిష్పక్షపాతంగా పరిశీలించాలని, అక్రమాలకు సహకరించిన రిటర్నింగ్, ప్రిసైడింగ్ అధికారులు, పోలీసులపై కఠిన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

చంద్రబాబు వచ్చాక ఏపీని బీహార్‌లా మార్చేశారు: విడదల రజని

-మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్‌లో దాడులు, దౌర్జన్యాలు, అక్రమాలతో 'జంగిల్ రాజ్' పాలన కొనసాగుతోందని వైసీపీ నేత, మాజీ మంత్రి విడదల రజని విమర్శించారు. రాష్ట్రంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అనేక అక్రమాలు చోటుచేసుకున్నారని ఆరోపించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచే కూటమి ప్రభుత్వం వైసీపీ నాయకులపై దాడులకు దిగిందని మండిపడ్డారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ప్రజాస్వామ్యం పూర్తిగా విధ్వంసమైందని, ఏపీని బీహార్ రాష్ట్రంలా మార్చేశారని ఆమె ధ్వజమెత్తారు. పోలీసుల అండదండలతోనే టీడీపీ మూకలు దాడులు చేస్తున్నాయని ఆరోపించారు. నామినేషన్ కేంద్రాల్లో అధికారుల సమక్షంలోనే వైసీపీ అభ్యర్థుల బి-ఫారాలను చించేశారని... అధికారులు, పోలీసులు ఓటర్ల హక్కులను కాలరాశారని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో చంద్రబాబు ప్రభుత్వం పాల్పడుతున్న దాడులను ఎదుర్కొంటూనే, ప్రజల పక్షాన తమ పోరాటాన్ని కొనసాగిస్తామని విడదల రజని స్పష్టం చేశారు.

రాప్తాడు దాడిలో గాయపడిన బాలిక ఆరోగ్యంపై మంత్రి లోకేశ్ కీలక అప్‌డేట్

-మొదటిపేజీ తరువాయి

రాప్తాడు జడ్పీ హైస్కూల్‌లో జరిగిన దాడిలో తీవ్రంగా గాయపడిన బాలిక ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతోందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలిక ఆరోగ్య పరిస్థితిలో పురోగతి కనిపిస్తోందని వైద్యుల బృందం వెల్లడించినట్లు ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు. బాలిక స్పృహలో ఉందని, తల్లి ఆమెను పరామర్శించిందని తెలిపారు. వైద్యుల సూచనలను అర్థం చేసుకుని స్పందిస్తోందని వివరించారు. పరిస్థితి ఇలాగే మెరుగుపడితే గురువారం సాయంత్రం వెంటిలేటర్ సపోర్ట్ తొలగించే అవకాశం ఉందని వైద్యులు భావిస్తున్నట్లు చెప్పారు. బాలిక త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇదే ఘటనలో గాయపడిన మరో బాలిక లక్ష్మి ధైర్యసాహసాలను లోకేశ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఓ వ్యక్తి రంపంతో పాఠశాలలోకి ప్రవేశించి దాడికి పాల్పడిన సమయంలో లక్ష్మి భయపడి పారిపోకుండా తన స్నేహితురాలిని కాపాడేందుకు ముందుకు వెళ్లిందని తెలిపారు. ఆమెను రక్షించే ప్రయత్నంలో తాను కూడా తీవ్రంగా గాయపడిందని పేర్కొన్నారు. తనను తాను కాపాడుకునే అవకాశం ఉన్నా.. స్నేహితురాలికి అండగా నిలిచిందని ప్రశంసించారు. ప్రస్తుతం ఇద్దరు బాలికలూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని లోకేశ్ తెలిపారు. లక్ష్మికి కూడా మెరుగైన వైద్యం అందిస్తున్నామని, రెండు కుటుంబాలకూ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలోని ఏ పాఠశాల తరగతి గదిలోనూ చిన్నారులు అభద్రతకు గురికాకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

మురసు తుపానుపై పవన్ కల్యాణ్ సమీక్ష..

-మొదటిపేజీ తరువాయి

మురసు తుఫాను ముంచుకొస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. తుపాను పరిస్థితులపై అధికారులతో చర్చించి, యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని కీలక ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల అధికారులతో ఆయన సమావేశమయ్యారు. మురసు తుపాను కారణంగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కృష్ణా జిల్లాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని పవన్ కల్యాణ్ అధికారులకు వివరించారు. భారీ వర్ష సూచన ఉన్న ప్రాంతాల్లో ప్రజలను ముందుగానే హెచ్చరించాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను గుర్తించి, వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వాగులు, వంకల వద్దకు ఎవరూ వెళ్లకుండా కట్టడి చేయాలన్నారు. తుపాను అనంతరం తాగునీరు, విద్యుత్ సరఫరాను వీలైనంత త్వరగా పునరుద్ధరించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తుఫాను ప్రభావం పూర్తిగా తగ్గే వరకు ప్రజలు సురక్షిత ప్రాంతాల్లోనే ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాగా, మురసు తుపాను తీవ్ర తుఫానుగా మారి దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాన్ని దాటే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

పులివెందుల పులి అన్నారు.. ఓటేయకుండా వెళ్లారు: జగన్‌పై అచ్చెన్న విమర్శలు

-పులివెందులలో ఓటు హక్కు వినియోగించుకోని జగన్

-ఇది జగన్ రాజకీయ పిరికితనానికి నిదర్శనమన్న అచ్చెన్నాయుడు

-ఓటమి భయంతోనే వైసీపీ హింసను ప్రేరేపిస్తోందని విమర్శ



పులివెందుల పులి అని గొప్పలు చెప్పుకునే వైసీపీ అధినేత జగన్ తన సొంత నియోజకవర్గంలో ఓటు హక్కు వినియోగించుకోకుండానే వెనుదిరిగారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా విమర్శించారు. ఇది జగన్ రాజకీయ పిరికితనానికి నిదర్శనమని, ప్రజల తీర్పును ఎదుర్కొనే ధైర్యం లేకే ఎన్నికల ప్రక్రియను వివాదాస్పదం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. పులివెందుల మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాలపై ఆయన స్పందించారు. ఐదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన వ్యక్తి, కనీసం తన ఓటు హక్కును కూడా వినియోగించుకోలేకపోవడం సిగ్గుచేటని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలను ఎదుర్కోవడం చేతకాక, హింసాత్మక వాతావరణం సృష్టించి లబ్ధి పొందాలని వైసీపీ చూస్తోందని ఆరోపించారు. మహిళలు, వృద్ధులు స్వేచ్ఛగా ఓటు వేయడానికి వస్తుంటే వైసీపీ శ్రేణులు రాళ్ల దాడులు, బెదిరింపులతో భయోత్పాతానికి పాల్పడుతున్నాయని అన్నారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై దాడులు జరగడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇది ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పులివెందుల జగన్ కుటుంబానికి రాజకీయ జాగీరు కాదని, అక్కడి ప్రజలు ఎవరికీ బానిసలు కారని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ప్రజలను భయపెట్టి ఓట్లు పొందే రోజులు పోయాయన్నారు. ఓటు వేయడానికి వచ్చి, అది కూడా చేయకుండా వెనుదిరిగిన వ్యక్తి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని జగన్‌ను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. ప్రజల తీర్పును గౌరవించడం నేర్చుకోవాలని హితవు పలికారు. పులివెందులలో ఫ్యాక్షన్ రాజకీయాలకు కాలం చెల్లిందని, ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

కుటుంబ కలహాలతో విషాదం.. అత్త, కొడుకు, కోడలు ఆత్మహత్యాయత్నం

-అనకాపల్లి జిల్లాలో కుటుంబ కలహాలతో విషాదం

-ఒంటిపై పెట్రోల్ పోసుకున్న అత్త, కొడుకు, కోడలు

-స్థానికులు కాపాడి ఆసుపత్రికి తరలింపు

-పరిస్థితి విషమంగా ఉండటంతో విశాఖ కేజీహెచ్‌లో చికిత్స

-ఘటనపై కేసు నమోదు చేసి పోలీసుల దర్యాప్తు



అనకాపల్లి జిల్లాలో పెను విషాదం చోటుచేసుకుంది. కుటుంబ కలహాల నేపథ్యంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. దేవరాపల్లి మండలం రైవాడ గ్రామంలో తల్లి, కొడుకు, కోడలు తమ ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నారు. ప్రస్తుతం వీరి ముగ్గురి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే.. రైవాడ గ్రామానికి చెందిన చల్లా ఈశ్వరరావు, అతని భార్య నాగమణి, తల్లి వరహాలమ్మ మధ్య గత కొంతకాలంగా తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో గతంలో నాగమణి తన భర్త, అత్తపై చోడవరం, దేవరాపల్లి పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు కూడా చేశారు. అయితే, ఆదివారం రాత్రి వీరి మధ్య వివాదం మరోసారి ముదరడంతో ఘర్షణ తీవ్రస్థాయికి చేరింది. ఘర్షణ అనంతరం, వారు తమ పిల్లలను ఇంటి నుంచి బయటకు పంపి లోపల తలుపులు వేసుకున్నారు. ఆ తర్వాత ఇంట్లో నుంచి హాహాకారాలు రావడంతో స్థానికులు అప్రమత్తమై తలుపులు పగలగొట్టి చూడగా, ముగ్గురూ మంటల్లో కాలిపోతూ కనిపించారు. వెంటనే వారిని రక్షించిన స్థానికులు 108 వాహనంలో తొలుత కె. కోటపాడు ఆసుపత్రికి తరలించారు. అయితే బాధితుల పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం విశాఖపట్నంలోని కేజీహెచ్‌కు తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాధితులు కోలుకున్న తర్వాత వారి నుంచి వాంగ్మూలం సేకరించి పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు పేర్కొన్నారు.

ఏపీలో 13 చోట్ల భారీ భద్రత మధ్య రీపోలింగ్

-బూత్ కబ్జాలు, అక్రమాల ఆరోపణలు.. రంగంలోకి దిగిన ఎస్ఈసీ

-పలు మున్సిపాలిటీల పరిధిలో కొనసాగుతున్న పోలింగ్

-రేపు ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం



ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పలు చోట్ల రిగ్గింగ్, బూత్ కబ్జా ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం (రాజుజ) కీలక నిర్ణయం తీసుకుంది. ఆయా మున్సిపాలిటీల పరిధిలోని 13 పోలింగ్ కేంద్రాల్లో ఈరోజు రీపోలింగ్ నిర్వహిస్తోంది. పోలింగ్ సందర్భంగా జరిగిన అక్రమాలపై జిల్లా కలెక్టర్లు, ఎన్నికల పరిశీలకుల నుంచి అందిన నివేదికలను క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్ఈసీ ఈ మేరకు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. అనంతపురం కార్పొరేషన్‌లోని 30వ డివిజన్‌కు చెందిన ఒక పోలింగ్ కేంద్రం, పల్నాడు జిల్లా మాచర్ల మున్సిపాలిటీలోని 23వ వార్డులో ఒక కేంద్రం, ప్రకాశం జిల్లా చీమకుర్తి మున్సిపాలిటీలోని 14వ వార్డులో ఒక కేంద్రంలో రీపోలింగ్ జరుగుతోంది. అలాగే, తిరుపతి, కడప, జమ్మలమడుగు, పులివెందులలోనూ పలు వార్డుల్లో రీపోలింగ్ చేపట్టారు. సోమవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఈ పోలింగ్, సాయంత్రం 5 గంటల వరకు కొనసాగనుంది. గతంలో మాదిరిగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. సమస్యాత్మక కేంద్రాల వద్ద భారీగా పోలీసు బలగాలను మోహరించడంతో పాటు, పూర్తిస్థాయి వెబ్ కాస్టింగ్, వీడియోగ్రఫీ నిఘా మధ్య ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. ఈ రీపోలింగ్ ప్రక్రియ సాయంత్రంతో ముగియనుండగా, రాష్ట్రవ్యాప్తంగా జరిగిన అన్ని మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపును రేపు ఉదయం 8 గంటల నుంచి చేపట్టి, ఫలితాలను వెల్లడించనున్నారు.

జడ్పీటీసీ అభ్యర్థి సరళ దేవి గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం





-పెద్దకుడాల గ్రామంలో కూటమి ఎన్నికల ప్రచారంలి

లింగాల కదిలించే వార్త నవంబర్ 2

లింగాల మండలంలోని పెద్దకుడాల గ్రామంలో కూటమి జడ్పీటీసీ అభ్యర్థి యమ్మనూరు సరళ దేవి గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన పులివెందుల మాజీ జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి , పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ లింగాల మండల టీడీపీ ఇంచార్జ్ దేవిరెడ్డి సంజీవ రెడ్డి



, లింగాల మండల టీడీపీ అధ్యక్షుడు యమ్మనూరు విశ్వనాథ రెడ్డి ,లింగాల మండల సింగిల్ విండో అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలను కలిసి కూటమి అభ్యర్థి యమ్మనూరు సరళ దేవి కి మద్దతు తెలిపి, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పులివెందుల ప్రజల స్వేచ్ఛ, స్వచ్ఛతను ఓర్వలేని జగన్

- జగన్ చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలే

-పులివెందుల టీడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి

పులివెందుల కదిలించే వార్త నవంబర్ 2

పులివెందుల ప్రజలు స్వేచ్ఛ మరియు స్వచ్ఛందంగా ఓట్లు వేసే పరిస్థితి రావడానికి ఓర్వలేకనే జగన్మోహన్ రెడ్డి విమర్శలని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. పులివెందుల పురపాలక ఎన్నికల సందర్భంగా వస్తున్న విమర్శలపై ఆయన మీడియా అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ పులివెందులలో ప్రశాంతంగా పోలింగ్ జరిగితే ఎదురుదెబ్బ తప్పదనే భయంతోనే వైఎస్ జగన్ డ్రామాలాడుతున్నారని జగన్ చేస్తున్న ఆరోపణల్లో వాస్తవాలు లేవని, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని, జగన్ మోహన్ రెడ్డి ఓటు వేయడానికి వచ్చి విధ్వంసం సృష్టించే ప్రయత్నం చేశారని, పులివెందులలో టిడిపి శ్రేణులు నామినేషన్ వేయడాన్నే నేటికి వారు జీర్ణించుకోలేకపోతున్నారని వాటి కనుగుణంగానే నామినేషన్ల రోజు మంది మార్బలంతో పోలీసులపై దాడి అదేవిధంగా నేడు ఏజెంట్లను అడ్డుకున్నారంటూ ఆవేదన చెందుతున్నారని వైకాపా శ్రేణులు చేసిన అలజడిలో తెదేపా శ్రేణులు గాయపడ్డారని, ఉలిమెల్ల సమీపంలో వారి వాహనాలను వైకాపా శ్రేణులు ధ్వంసం చేసి నిందలు తెదేపాపై మోపుతున్నారని మొత్తం మీద పులివెందులలో ప్రశాంతంగా ఎన్నికలు జరగడం జగన్మోహన్ రెడ్డికి స్వతహాగా ఇష్టం లేదని దానికి అనుగుణంగానే ఆయన



లేనిపోని విమర్శలు చేస్తున్నారని తెలియజేశారు.

వైకాపా జడ్పిటిసి అభ్యర్థి సత్య ప్రభావతమ్మ ఆశీర్వదించండి

-గ్రామీణ అభివృద్ధి జరగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

-ప్రతి గ్రామానికి రహదారి-ప్రతి ఇంటికీ తాగునీరు అందించడమే మా లక్ష్యంలి

-వేముల మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి

వేముల కదిలించే వార్త నవంబర్ 2



గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పరుగులు పెట్టాలంటే జడ్పిటిసి ఎన్నికల్లో వైయస్సార్సీపీ అభ్యర్థులను గెలిపించాలని వేముల మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి వేల్పుల రాము స్థానిక మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామాల్లో పర్యటించి ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. సోమవారం వేముల మండల పరిధిలోని స్థానిక వేల్పుల మరియు బేస్తవారిపల్లి గ్రామాలలో వేముల మండల వైకాపా జడ్పిటిసి అభ్యర్థి నాగేళ్ల సత్య ప్రభావతమ్మ (వైకాపా మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివరెడ్డి సతీమణి), నాగేళ్ల విశ్వేశ్వర్ రెడ్డి , నాగేళ్ల హర్షవర్ధన్ రెడ్డి , నాగేళ్ల హరినాథ్ రెడ్డి ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా..మండల ,మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ లింగాల ఉషారాణి , వేల్పుల మాజీ సర్పంచ్ లింగాల పార్వతమ్మ మద్దతునిస్తూ ప్రచారణ కార్యక్రమంలో పాల్గొంటూ, గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి చేసిన గ్రామాల అభివృద్ధిని సంక్షేమాన్ని వివరిస్తూ ప్రజలు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తూ ప్రచార కార్యక్రమాలను కొనసాగించారు ఈ కార్యక్రమంలో వేముల మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పులివెందులలోనాలుగు వార్డుల్లో రీ-పోలింగ్ ప్రశాంతం



-పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన చైర్ పర్సన్ అభ్యర్థులు

-ముగిసిన ఓటింగ్

పులివెందుల కదిలించే వార్త నవంబర్ 2

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని నాలుగు వార్డుల్లో సోమవారం నిర్వహించిన రీ-పోలింగ్ అత్యంత కట్టుదిట్టమైన భద్రత నడుమ ప్రశాంతంగా ముగిసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మున్సిపాలిటీలోని 1వ వార్డు పెద్దరంగాపురం (సరయిపల్లె - బూత్ నం. 1/1), 3వ వార్డు ఉల్లిమెల్ల (బూత్ నం. 3/1), 7వ వార్డు రోటరీపురం (బూత్ నం. 7/1), 8వ వార్డు



జెండామాన్ వీధి (బూత్ నం. 8/1) కేంద్రాల్లో అధికారులు రీ-పోలింగ్ నిర్వహించారు. ?ఈ నాలుగు కేంద్రాల పరిధిలో మొత్తం 3 వేలకు పైగా ఓటర్లు ఉండగా,ఉదయం నుంచే ప్రజలు వరుసల్లో నిలబడి స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గుర్తింపు కార్డులు తీసుకువచ్చిన వారితో పాటు,ఓటర్ స్లిప్పులు లేని వారికి అక్కడికక్కడే అధికారులు స్లిప్పులు రాయించి ఓటు వేసే వెసులుబాటు కల్పించారు.

?రీ-పోలింగ్ కేంద్రాలను పులివెందుల ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఆర్వో) శ్రీనివాస్,ఆర్డీవో చిన్నయ్య, డీఎస్పీ మురళీ



నాయక్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ పోలీస్ బందోబస్తును సమకూర్చారు. ?మరోవైపు కూటమి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గీతాకుమారి,వైఎస్సార్సీపీ అభ్యర్థి ప్రమీలమ్మ పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. పోలింగ్ సమయం ముగిసే సమయానికి కేంద్రాల్లో ఎలాంటి వివాదాలు లేకుండా ప్రక్రియ సజావుగా పూర్తి కావడంతో ఎన్నికల అధికారులు,పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. అధికారులు బ్యాలెట్ బాక్స్ పటిష్ట బందోబస్తు మధ్య స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు.

జోరు వానలోనూ ముమ్మరంగా ఇప్పపట్ల గ్రామంలో ప్రచారం



-కూటమి జెడ్పీటీసి అభ్యర్థి ఎమ్మనూరు సరళ దేవి కి మద్దతుగా నిలవండి

లింగాల కదిలించే వార్త నవంబర్ 2

తుఫాన్ ప్రభావం వలన జోరు వర్షం, ఈదురు గాలులు వీస్తున్నప్పటికీ వాటిని లెక్కచేయకుండా వర్షములో తడుస్తూనే ఇంటింటికి వెళ్లి కూటమి జెడ్పీటీసి అభ్యర్థి ఎమ్మనూరు సరళ దేవి కి మద్దతుగా నిలవాలని, 5వ తేదీ జరగబోవు జడ్పిటిసి ఎన్నికలలో సైకిల్‌లి గుర్తు పైన ఓటు వేయాలని ఓటర్లకు వేముల మండల టిడిపి నాయకులు వివరిస్తూ టిడిపి ప్రభుత్వం ద్వారా ఇప్పటికే అనేక సంక్షేమ ఫలాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి వద్దకు వెళ్లి గ్రామ ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడుతూ, మన గ్రామ ప్రాంతం అభివృద్ధి టిడిపి వాళ్ళనే జరిగిందన్నారు, ఇంకా మరింత



అభివృద్ధి జరగాలంటే టిడిపిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.వెళ్లిన ప్రతి గ్రామంలోని ఘనంగా స్వాగతం పలికారు,ఈ అభిమానం తో భారీ మెజార్టీతో గెలిపిస్తామని ఓటర్లు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల టిడిపి నాయకులు పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ లింగాల మండల టీడీపీ ఇంచార్జ్ దేవిరెడ్డి సంజీవ రెడ్డి , లింగాల మండల టీడీపీ అధ్యక్షుడు యమ్మనూరు విశ్వనాథ రెడ్డి గ్రామస్తులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

కమల్ అమృత్ వాణి-304



బాలవాక్యేషు సత్యాంశం శ్రద్ధయా పరిచింతయేత్।
తేషామభిప్రాయో?పి స్యాత్ నవదృష్టేః ప్రబోధకః॥
తాత్పర్యం: పిల్లల మాటల్లో కొన్నిసార్లు పెద్దలు గుర్తించలేని కొత్త ఆలోచనలు దాగి ఉంటాయి.వారి ప్రశ్నలను చిన్నచూపు చూడకుండా శ్రద్ధగా వినాలి.వారి అభిప్రాయాలు అపరిపక్వంగా అనిపించినా, వాటి వెనుక ఆసక్తిని గుర్తించాలి.పిల్లలు తమ భావాలను స్వేచ్ఛగా వ్యక్తపరిచే వాతావరణం కల్పించాలి.వారు తప్పు చెప్పినప్పుడు అవమానించకుండా సరైన విషయాన్ని వివరించాలి.వారి ఊహాశక్తికి,సృజనాత్మకతకు ప్రోత్సాహం అందించాలి.పిల్లలతో మాట్లాడటం మాత్రమే కాదు, వారిని అర్థం చేసుకోవడం కూడా అవసరం.కొత్త తరపు ఆలోచనలు సమాజానికి కొత్త దారులను చూపగలవు.పిల్లల భావవ్యక్తీకరణకు విలువనిచ్చే కుటుంబం వారి వ్యక్తిత్వ వికాసానికి పునాది వేస్తుంది.

✍ కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

-జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.యుగంధర్





లింగాల కదిలించే వార్త నవంబర్ 2

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలందరూ సీజనల్ వ్యాధుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని కడప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.యుగంధర్ పిలుపునిచ్చారు. సోమవారం లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులను, వైద్య సేవలను పరిశీలించారు. మురసు తుఫాన్ ప్రభావం: ప్రస్తుతం తుపాను ప్రభావం వల్ల వర్షాలు ఎక్కువ పడే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది అందరూ మరింత అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.యుగంధర్ మాట్లాడుతూ...ం?దోమల నివారణకు జాగ్రత్తలు: వర్షాలు కురుస్తున్నందున నిల్వ ఉన్న నీటిలో దోమలు గుడ్లు పెట్టి వృద్ధి చెందుతాయని, దీనివల్ల మలేరియా, డెంగ్యూ వంటి ప్రమాదకరమైన వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందన్నారు. కాబట్టి ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమలు కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గర్భిణుల నమోదు: గర్భిణీ స్త్రీలు ఏమాత్రం ఆలస్యం చేయకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేర్లు నమోదు చేసుకొని వారికి సేవలు అందించాలని సూచించారు. ?క్రమం తప్పకుండా టీకాలు: పిల్లలకు షెడ్యూల్ ప్రకారం అందించాల్సిన వ్యాధి నిరోధక టీకాలను వేళకు ఇవ్వాలని వైద్యాధికారులకు,ఆరోగ్య సిబ్బందికి ఆదేశించారు. ఆసుపత్రిలోనే ప్రసవాలు: కాన్పులు సురక్షితంగా జరగడానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఖాజా మౌనద్దీన్, స్థానిక వైద్యాధికారులు డాక్టర్ ప్రసన్న కుమార్, డాక్టర్ గౌతమి, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, సీనియర్ అసిస్టెంట్ నరేష్, సూపర్వైజర్ సరస్వతి, సిహెచ్ఓలు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు .

ప్రజల ఆశీర్వాదం- అభివృద్ధికి బాట!

-జడ్పీటీసీ అభ్యర్థి బొగ్గుల విజయలక్ష్మి ఇంటింటి ప్రచారం!





వేముల కదిలించే వార్త నవంబర్ 2

వేముల గ్రామంలో వేముల మండల సోమవారం జడ్పీటీసీ అభ్యర్థి బొగ్గుల విజయలక్ష్మి కి ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి,రెడ్డి, , పేర్ల లక్ష్మి, పేర్ల శేషారెడ్డి , జడ్పీటీసీ అభ్యర్థి బొగ్గుల వి యలక్ష్మి , మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలిసి ఎన్నికల్లో తమ ఓటు వేయాలని అభ్యర్థించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సానుకూలంగా స్పందిస్తూ తమ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేముల మండల టిడిపి నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

శివనామస్మరణతో అభిషేకాలు

-మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు,

పులివెందుల అర్బన్ కదిలించే వార్త నవంబర్ 2



పులివెందుల పట్టణ లోని గుంత బజార్ సమీపంలో ఉన్న ఎంతో పురా తనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారాన్ని పురస్క రించుకొని శ్రీ మిట్టమ ల్లేశ్వరుని విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా తెల్లవారుజామున నుం డి స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు రుద్ర, శివ స్వాముల ఆధ్వ ర్యంలో స్వామివారికి పంచా మృత అ భిషేకం, భస్మాభిషేకం, సహస్ర నామ అష్టోత్తర శతనామావళి, భీష్మాభిషేకం, లిం గా ష్టకం మహా మంగళ హారతులు తదితర పూజా కైకర్యాల అనంతరం మిట్ట మల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శ నమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ రానున్న కార్తీక మాసాన్ని పురస్కరించుకుని శివాలయం లో ప్రతిరోజు విశేష పూజలు ధూప, దీప, నైవేద్యాలు, ఘనం గా నిర్వహించడం జరు గుతోందని అన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో మొక్కలు చెల్లించి విశేష పూజలు నిర్వ హించడం జరిగిందన్నారు. అనంతరం అనంతరం ఆలయ నిర్వా హకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు, భక్తులు, ఎండోమెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పులివెందుల మున్సిపాలిటీకి రీపోలింగ్ కోసం వైసీపీ పట్టు

-ఏపీ హైకోర్టులో అనుబంధ పిటీషన్ దాఖలు చేసిన ఎంపీ అవినాష్ రెడ్డి

పులివెందుల కదిలించే వార్త నవంబర్ 2



పులివెందుల మున్సిపల్ ఎన్నికలలో రీపోలింగ్ జరపాలంటూ జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి హైకోర్టులో అనుబంధ పిటిషన్ దాఖలు చేశారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పులివెందులలో తెలుగుదేశం నేతలు పోలీసులను అడ్డుపెట్టుకొని ఎలాంటి చేశారు అనేక అరాచకాలు చేశారని వాటిలో భాగంగానే వైకాపా పార్టీ పోలింగ్ ఏజెంట్లను కనీసం ఎన్నికల బూత్ వరకు రానివ్వకుండా పోలీసులు అడ్డం అలజడి సృష్టించారని, ప్రజలు గమనించారని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరపాలని 4రోజుల క్రితమే దాఖలు చేయగా దానికి అనుబంధంగా ఇవాళ మరో పిటిషన్ దాఖలు చేస్తూ వైనీపీ అభ్యర్థులకు, పోలింగ్ ఏజెంట్లకు, బూత్ ఏజెంట్లకు రక్షణకి విన్నవిస్తూ నిన్నటి పరిణామాలు, ఆధారాల్ని కోర్టుకు సమర్పించారు.

విద్యుత్తును ఆదా చేద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

- ఇంధన పొదుపుతోనే సుస్థిర భవిష్యత్తు సాధ్యం

-ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఉషా శ్రీ



వేంపల్లె నవంబర్ 2(కదిలించే వార్త):

విద్యుత్తును పొదుపుగా వినియోగిస్తూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఉషా శ్రీ సూచించారు. బ్రిక్స్ --2026 సుస్థిర జీవనశైలి కార్యక్రమంలో భాగంగా కళాశాలలో సోమవారం 'ఇంధనాన్ని ఆదా చేద్దాం--సేవ్ ఎనర్జీ ' అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యుత్తును వృథా చేయకుండా అవసరమైన మేరకే వినియోగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కళాశాల ప్రాంగణంలో అవసరం లేని విద్యుత్ దీపాలు, ఫ్యాన్లు, ఇతర విద్యుత్ పరికరాలను వినియోగం లేనప్పుడు తప్పనిసరిగా ఆపివేయాలని విద్యార్థులకు సూచించారు. ఇంధన పొదుపు ద్వారా విద్యుత్ వనరులను సంరక్షించడంతో పాటు వర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్--1 ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎ. కుమార్ రాజా, యూనిట్--2 ప్రోగ్రామ్ ఆఫీసర్ కె. జనార్ధన్ పాల్గొన్నారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించుకున్నారు.

రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు వేంపల్లె విద్యార్థుల ఎంపిక

-ఎస్‌జీఎఫ్ అండర్--14, అండర్--17 విభాగాల్లో ప్రతిభ చాటిన తలిశెట్టి సుబ్రహ్మణ్యం పాఠశాల విద్యార్థులు

వేంపల్లె నవంబర్ 2(కదిలించే వార్త):



క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వేంపల్లె తలిశెట్టి సుబ్రహ్మణ్యం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో అక్టోబర్ 30న కడప జిల్లాలో నిర్వహించిన అండర్--14, అండర్--17 బాలుర బేస్‌బాల్ ఎంపిక పోటీల్లో వీరు ప్రతిభ చాటారు.ఈ ఎంపిక పోటీల్లో జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 230 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో వేంపల్లె పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎన్. చెన్నకేశవ అండర్--17 విభాగంలో, జి. మహీంద్రా అండర్--14 విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు ఎల్.ఏ. నిశాల్, ప్రమీల కుమారి, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ బేస్‌బాల్ పోటీల్లోనూ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

యోగా పోటీల్లో ఆర్‌కే వ్యాలీ విద్యార్థుల విజయభేరి

-ఎస్‌జీఎఫ్ఐ అండర్--17 జిల్లా స్థాయి పోటీల్లో నాలుగు ప్రథమ స్థానాలు.. రాష్ట్రస్థాయికి అర్హత

వేంపల్లె నవంబర్ 2 (కదిలించే వార్త):



రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్‌జీయూకేటీ) ఆర్‌కే వ్యాలీ క్యాంపస్ విద్యార్థులు యోగా పోటీల్లో తమ ప్రతిభను చాటుకున్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్ఐ) ఆధ్వర్యంలో కడపలోని డీఎస్ఏ స్టేడియంలో ఇటీవల నిర్వహించిన అండర్--17 జిల్లా స్థాయి యోగా పోటీల్లో విజయాలు సాధించారు. ఈ పోటీల్లో పాల్గొన్న ఆరుగురు విద్యార్థుల్లో నలుగురు ప్రథమ స్థానాలు సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించగా, మరో ఇద్దరు ద్వితీయ స్థానాలు కైవసం చేసుకున్నారు.

-ప్రథమ స్థానాలు సాధించిన విద్యార్థుల వివరాలు:

ఎ. సాయి నరేంద్ర, టి. మధు: ఆర్టిస్టిక్ పెయిర్ విభాగంలో ప్రథమ స్థానం. కె. సుబ్బారావు: ట్రెడిషనల్ యోగా విభాగంలో ప్రథమ స్థానం. పి. యోషిత్: ఆర్టిస్టిక్ సోలో విభాగంలో ప్రథమ స్థానం. పి. యోషిత్, కె. సుబ్బారావు: రిథమిక్ పెయిర్ యోగా విభాగంలో ప్రథమ స్థానం. మండల, డివిజన్, జిల్లా స్థాయిల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించడం విద్యార్థుల కృషి, క్రమశిక్షణ, నిరంతర సాధనకు నిదర్శనంగా నిలిచింది. విద్యార్థులకు క్రమం తప్పకుండా శిక్షణ, మార్గదర్శకత్వం అందించిన యోగా శిక్షకులు అశోక్, శ్రీదేవి కృషి ఈ విజయాల్లో కీలకంగా నిలిచింది.ఈ సందర్భంగా విద్యార్థులు, శిక్షకులను ఆర్‌కే వ్యాలీ క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ విజయ ప్రకాష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ ఛ. రత్నకుమారి, డీన్ డాక్టర్ ఎస్. మహబూబ్ జిలానీ, ఫైనాన్స్ ఆఫీసర్ డాక్టర్ జి. రమేష్, డీఎస్‌డబ్ల్యూ రమణారెడ్డి, దీపిక అభినందించారు.రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విద్యార్థులు ప్రతిభ కనబరిచి, జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఆర్‌కే వ్యాలీ క్యాంపస్‌లో క్రీడలు, యోగా ప్రతిభను ప్రోత్సహించే దిశగా ఈ విజయం మరో మైలురాయిగా నిలిచింది.

'సేవ్ నేచర్' నృత్య ప్రదర్శనతో చైతన్య హైస్కూల్ విద్యార్థులకు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం

-ప్రకృతి పరిరక్షణ సందేశంతో ఆకట్టుకున్న విద్యార్థులు.. విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

వేంపల్లె నవంబర్ 2 (కదిలించే వార్త):



జిల్లా స్థాయి డ్యాన్స్ పోటీల్లో వేంపల్లె చైతన్య హైస్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. కడపలోని గాంధీనగర్ మున్సిపల్ హైస్కూల్‌లో నిర్వహించిన ఈ పోటీల్లో 'సేవ్ నేచర్ -- ప్రకృతిని కాపాడుకుందాం' అనే ఇతివృత్తంతో అద్భుతమైన నృత్య ప్రదర్శన ఇచ్చి ప్రథమ స్థానం సాధించారు. ఈ విజయంతో విజయవాడలో జరగనున్న రాష్ట్రస్థాయి డ్యాన్స్ పోటీలకు ఎంపికయ్యారు.ప్రకృతి పరిరక్షణ, పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత, చెట్ల ప్రాముఖ్యత వంటి అంశాలను తమ నృత్య ప్రదర్శన ద్వారా విద్యార్థులు చక్కగా వివరించారు. ఆకట్టుకునే నృత్యరీతులు, హావభావాలు, సమన్వయంతో పాటు సామాజిక బాధ్యతను తెలియజేసిన ప్రదర్శన ప్రేక్షకులను, న్యాయనిర్ణేతలను విశేషంగా ఆకట్టుకుంది.ఈ పోటీల్లో తొమ్మిదో తరగతికి చెందిన ఎ. గణేష్, కె. హిమబిందు, వై. హేమేంద్రి, ఎనిమిదో తరగతికి చెందిన బి. బాలయోగి మణిధర్, ఎన్. సిద్ధలక్ష్మీదేవి, ఎన్. అనిత పాల్గొని ప్రతిభ కనబరిచారు.విద్యార్థుల విజయంపై పాఠశాల చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఇదే స్ఫూర్తితో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) ఎస్. షంషుద్దీన్‌కు చైర్మన్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి సృజనాత్మక, సాంస్కృతిక కార్యక్రమాలను మరింతగా నిర్వహించాలని కోరారు. ఇలాంటి పోటీలు విద్యార్థులకు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు చక్కని వేదికలుగా నిలుస్తాయని పేర్కొన్నారు.అదేవిధంగా విద్యార్థులకు నృత్య శిక్షణ అందించి, 'సేవ్ నేచర్' సందేశాన్ని ప్రతిబింబించేలా ప్రదర్శనను తీర్చిదిద్దిన డ్యాన్స్ మాస్టర్ డి. చిన్నను చైర్మన్ ప్రత్యేకంగా అభినందించారు. సరైన శిక్షణ, ప్రోత్సాహం అందించడం వల్లే విద్యార్థులు జిల్లా స్థాయిలో విజయం సాధించగలిగారని పేర్కొన్నారు.

ఫ్లైడే - డ్రైడే తోనే దోమల నివారణ సాధ్యం

-నబ్ యూనిట్ అధికారి సిద్దయ్య

లింగాల కదిలించే వార్త నవంబర్ 2



లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం మలేరియా నబ్ యూనిట్ అధికారి సిద్దయ్య సందర్శించారు. ఆరోగ్య కార్యకర్తలు, సీహెచ్ఓ లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల వట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాలకు వెళ్ళినప్పుడు గ్రూప్ మీటింగ్ నిర్వహించి ప్రజలకు సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ప్రధాన అంశాలు: ఫ్లైడే - డ్రై డే: ప్రతీ శుక్రవారం ఇళ్లలోని కూలర్లు, టైర్లు, ట్యాంకుల్లో నిల్వ ఉన్న నీటిని పారబోసి పొడిగా ఉంచడం వల్ల దోమల ఉత్పత్తిని అరికట్టవచ్చని తెలిపారు. వ్యాధులు - జాగ్రత్తలు: దోమల వల్ల మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా వంటి వ్యాధులు వస్తాయని హెచ్చరించారు. ముందస్తు చర్యలు: ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నిద్రపోయే సమయంలో తప్పనిసరిగా దోమతెరలు వాడాలని, నిరుపయోగవు నీటి గుంతల్లో ఆయిల్ చల్లాలని సూచించారు. ?సిబ్బంది గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించి దోమల నివారణకు కృషి చేయాలని సిద్దయ్య పిలుపునిచ్చారు.

ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం..

-కమిషనర్ ఎం.జయకృష్ణ.

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 2 నవంబర్



తిరుపతిలో మునిసిపల్ ఎన్నికల్లో భాగంగా తిరువతి నగరపాలక సంస్థ అభ్యర్థుల ఓట్ల లెక్కింపు ఎస్.వి.ఆర్ట్స్ కళాశాలలో సర్వం సిద్ధం చేశామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. జయకృష్ణ తెలిపారు. నగరంలోని 66 వార్డులలో 304 పోలింగ్ కేంద్రాల్లో మేయర్, కార్పొరేటర్ల కు ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల నుండి తెచ్చిన బ్యాలెట్ బాక్సులను ఎస్.వి.ఆర్ట్స్ కళాశాలలోని స్ట్రాంగ్ రూంలో భద్రపరిచామని తెలిపారు. 304 పోలింగ్ కేంద్రాల నుండి వచ్చిన బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత మధ్య లెక్కింపు చేస్తారని తెలిపారు. కౌంటింగ్ సిబ్బందికి ఇప్పటికే శిక్షణ ఇచ్చామని తెలిపారు. మేయర్, కార్పొరేటర్ అభ్యర్థులకు వేర్వేరుగా లెక్కింపు జరుగుతుందని తెలిపారు. ఓట్ల లెక్కింపు కొరకు 66 వార్డులకు 77టేబుల్స్, మేయర్ కి 35 టేబుల్స్ మొత్తం 112 టేబుల్స్ ఏర్పాటు చేసామని తెలిపారు. 600 మంది సూపర్ వైజర్లు , 300 మంది సహాయక సిబ్బంది కి ప్రత్యేక శిక్షణ ఇచ్చామని తెలిపారు. సీసీ కెమెరాల వెబ్ కాస్టింగ్, పోలీసుల వర్యవేక్షణ కట్టుదిట్టంగా ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నామని తెలిపారు. ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు.

పెడ్యూల్డ్ రీపోల్ ఉత్తర్వులు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్

-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 2 నవంబర్



తిరువతిలో మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించి కీలక ఉత్తర్వులు జారీ చేసింది. కారణం: తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 36వ వార్డు, పోలింగ్ స్టేషన్ నంబరు 36/4 లో బూత్ క్యాప్చరింగ్ జరగడం వల్ల పోలింగ్ ప్రక్రియకు ఆటంకం ఏర్పడింది. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోలేని పరిస్థితి తలెత్తింది. నిర్ణయం: ఈ పరిణామాలను పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల సంఘం, 01. న జరిగిన పోలింగ్‌ను రద్దు చేస్తూ చెల్లనిదిగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తేదీ ఉ సమయం: అదే పోలింగ్ స్టేషన్ (36వ వార్డు, పీఎస్ నెం. 36/4) లో మేయర్ మరియు వార్డు సభ్యుల ఎన్నికల కోసం 02.11.2026 న ఉదయం 7:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు తిరిగి పోలింగ్ (రీపోల్) నిర్వహించబడుతుంది.

వేంపల్లెలో కూటమి అభ్యర్థి బెస్త లక్ష్మీదేవికి మద్దతుగా ఇంటింటి ప్రచారం

-పెరమిడ్ నగర్, నందిపల్లెలో ప్రచారం నిర్వహించిన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు

వేంపల్లె నవంబర్ 2 (కదిలించే వార్త):



వేంపల్లి మండలంలో ఎన్డీఏ కూటమి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వేంపల్లిలోని పిరమిడ్ నగర్‌లో జనసేన, తెలుగుదేశం, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. కూటమి అభ్యర్థికి మద్దతుగా ప్రజలను కలిసి ప్రచారం నిర్వహించారు.అదేవిధంగా నందివల్లి గ్రామంలో జనసేన జెడ్పీటీసీ అభ్యర్థి బెస్త లక్ష్మీదేవికి మద్దతుగా కూటమి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామంలోని ప్రజలను కలిసి అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కోరారు.

స్విమ్స్‌లో వైద్య అధ్యాపకులకు సీపీఆర్ (CPR) శిక్షణ కార్యక్రమం

-అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడే నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ
-ప్రతి సంవత్సరం కనీసం ఒకసారైనా పునశ్చరణ శిక్షణ పొందాలి
-అత్యవసర పరిస్థితుల్లో సమయస్ఫూర్తితో స్పందిస్తే విలువైన ప్రాణాలను కాపాడవచ్చు
-స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డాక్టర్ గుడారు జగదీష్

తిరుపతి కదిలించే వార్త 2 నవంబర్





తిరుపతిలో స్విమ్స్ శ్రీ వద్మావతి మహిళా వైద్య కళాశాలలో సోమవారం నిర్వహించిన రెండు రోజుల కార్డియోపల్మనరీ రిససిటేషన్ జూ= శిక్షణ కార్యక్రమాన్ని స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డాక్టర్ గుడారు జగదీష్, డాక్టర్ విజయలక్ష్మి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమామహేశ్వరరావుడాక్టర్ సుభాష్ తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ గుడారు జగదీష్ మాట్లాడుతూ, వైద్యులు, అధ్యావకులు, సూవర్ స్పెషాలిటీ విభాగాల వైద్య నిపుణులు సీపీఆర్‌పై నిరంతరం అవగాహన పెంపొందించుకోవడంతో పాటు ప్రాయోగికంగా సాధన చేయడం ఎంతో అవసరమని తెలిపారు. గతంలో బేసిక్ లైఫ్ సపోర్ట్ దీూా. సీపీఆర్ శిక్షణ పొందినంత మాత్రాన సరిపోదని, అత్యవసర పరిస్థితుల్లో సమర్థవంతంగా స్పందించేందుకు ఈ నైపుణ్యాలను నిరంతరం అభ్యసించాలని సూచించారు. సీపీఆర్ నిర్వహణలో ఛాతీపై ఎన్ని సార్లు ఒత్తిడి కల్పించాలి, ఎంత లోతు వరకు ఒత్తిడి చేయాలి, సరైన వేగాన్ని ఎలా పాటించాలి, అత్యవసర పరిస్థితుల్లో ఏ విధంగా స్పందించాలి అనే అంశాలపై ప్రతి వైద్యుడికి స్పష్టమైన అవగాహన ఉండాలని పేర్కొన్నారు. ముఖ్యంగా వాస్తవ వైద్య పరిస్థితుల్లో సీపీఆర్ నిర్వహించే అవకాశం రాని వైద్యులు కనీసం సంవత్సరానికి ఒకసారైనా పునశ్చరణ శిక్షణ పొందాలని సూచించారు. సీనియర్ అధ్యాపకులు, అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు శిక్షకులుగా ఎదిగి జూనియర్ వైద్యులకు ఈ నైపుణ్యాలను బోధించాలని ఆకాంక్షించారు. సూపర్ స్పెషాలిటీ వైద్య సంస్థగా స్విమ్స్‌లో సీపీఆర్ శిక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది.గుండె సంబంధిత వ్యాధులు, నాడీ సంబంధిత సమస్యలు, తీవ్రమైన ఇన్‌ఫెక్షన్లు, బహుళ అవయవాల వైఫల్యం, ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన బాధితులకు వివిధ ప్రత్యేక వైద్య విభాగాల సమన్వయంతో చికిత్స అందిస్తున్న నేపథ్యంలో అత్యవసర పరిస్థితులను వేగంగా గుర్తించడం, సరైన నిర్ణయాలు తీసుకోవడం, సమన్వయంతో ప్రాణరక్షక చర్యలు చేపట్టడం వైద్యులకు అత్యంత అవసరమని ఆయన తెలిపారు. ఆకస్మికంగా గుండె స్పందన నిలిచిపోయినప్పుడు మెదడుతో సహా శరీరంలోని ముఖ్యమైన అవయవాలకు రక్తప్రసరణ, ఆక్సిజన్ సరఫరా తీవ్రంగా దెబ్బతింటాయని, ఇటువంటి వరిస్థితుల్లో ప్రతి నిమిషం ఎంతో విలువైనదని పేర్కొన్నారు. వైద్య సహాయక బృందం చేరుకునే వరకు వేచి చూడకుండా, శిక్షణ పొందిన వ్యక్తులు వెంటనే సీపీఆర్ ప్రారంభించడం ద్వారా బాధితుడి ప్రాణాలను కాపాడే అవకాశాలను మెరుగుపరచవచ్చని వివరించారు. సీపీఆర్ అనేది కేవలం ఛాతీపై ఒత్తిడి కల్పించే ప్రక్రియ మాత్రమే కాదని, అత్యవసర పరిస్థితిని గుర్తించడం నుంచి బాధితుడికి అవసరమైన ప్రాణరక్షక వైద్య సహాయం అందించే వరకు కొనసాగే సమన్వయ విధానమని తెలిపారు. ఇందులో బాధితుడి స్పందన, సాధారణ శ్వాసను పరిశీలించడం, అత్యవసర వైద్య సహాయాన్ని కోరడం, సరైన వేగం, లోతుతో ఛాతీపై ఒత్తిడి కల్పించడం, అవసరమైనప్పుడు ఆటోమేటెడ్ ఎక్స్‌టర్నల్ డీఫిబ్రిలేటర్ ూజుూ పరికరాన్ని వినియోగించడం వంటి అంశాలు కీలకమని వివరించారు. ఆధునిక వైద్య పరికరాలు, అత్యాధునిక చికిత్సా విధానాలు అందుబాటులో ఉన్నప్పటికీ, అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక ప్రాణరక్షక చర్యలను సకాలంలో ప్రారంభించడం అత్యంత ముఖ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. వైద్యుల అప్రమత్తత, అనుభవం, సమయస్ఫూర్తి, శిక్షణతో కూడిన స్పందనే రోగుల ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీ వద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ూూూ గుర్తింపుతో స్విమ్స్‌లోని సిమ్యులేషన్ శిక్షణా కేంద్రం 2018 నుంచి బేసిక్ లైఫ్ సపోర్ట్ దీూా, అడ్వాన్స్‌డ్ కార్డియోవాస్కులర్ లైఫ్ సపోర్ట్ ూజుూ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. ఇప్పటివరకు సుమారు 100 మందికి ూూూ-దీూా, 600 మందికి ూూూ-ూజుూ సర్టిఫికెట్లు అందించినట్లు వివరించారు. అదేవిధంగా, 2024 నుంచి ఇండియన్ రిససిటేషన్ కౌన్సిల్ ఫెడరేషన్ ×=జఖీ మార్గదర్శకాల ప్రకారం నర్సింగ్, పారామెడికల్ సిబ్బందికి బేసిక్ కార్డియోపల్మనరీ లైఫ్ సపోర్ట్ దీజూా, కాంప్రహెన్సివ్ కార్డియోపల్మనరీ లైఫ్ సపోర్ట్ జజుూ శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. స్విమ్స్ సిమ్యులేషన్ శిక్షణా కేంద్రం ద్వారా తిరుపతి పరిసర ప్రాంతాల్లోని విద్యార్థులు, ఎన్‌సీసీ సిబ్బంది, విమానాశ్రయ అధికారులు, వివిధ సంస్థల ఉద్యోగులు సహా ఇప్పటివరకు 60,000 మందికి పైగా ప్రజలకు సీపీఆర్‌పై అవగాహన, శిక్షణ కల్పించినట్లు వెల్లడించారు. రాబోయే కొన్ని సంవత్సరాల్లో 10 లక్షల మందికి సీపీఆర్ శిక్షణ అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. శిక్షణ పొందిన ప్రతి ఒక్కరూ ఒకరి ప్రాణాన్ని కాపాడగలరని, సమన్వయంతో శిక్షణ పొందిన బృందాలు మరెంతోమంది ప్రాణాలను రక్షించగలవని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ రోహిత్ సీపీఆర్ నిర్వహణలో అనుసరించాల్సిన ప్రాథమిక దశలను ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా వివరించారు. ఇందులో భాగంగా 1.వరిసరాల భద్రత బాధితుడి వద్దకు వెళ్లే ముందు పరిసరాలు సురక్షితంగా ఉన్నాయో లేదో పరిశీలించడం. 2. బాధితుడి స్పందన భుజాలను మెల్లగా తట్టి, గట్టిగా పిలుస్తూ బాధితుడు స్పందిస్తున్నాడో లేదో తెలుసుకోవడం. 3. సహాయం కోసం పిలవడం :బాధితుడు స్పందించకపోతే వెంటనే సహాయం కోరడం, అంబులెన్స్ లేదా ఆసువత్రి అత్యవసర వైద్య బృందానికి సమాచారం అందించడం. 4. కరోటిడ్ పల్స్ పరిశీలన వైద్య సిబ్బంది బాధితుడి మెడ వద్ద కరోటిడ్ పల్స్‌ను 5 నుంచి 10 సెకన్లలోపు పరిశీలించి, పల్స్ గుర్తించలేకపోతే లేదా సందేహం ఉంటే వెంటనే సీపీఆర్ ప్రారంభించడం. 5. సీపీఆర్, ఏఈడీ వినియోగం:సరైన విధానంలో ఛాతీపై ఒత్తిడులు కల్పించడం. అవసరమైనప్పుడు ఏఈడీ పరికరాన్ని వినియోగించడం. అత్యవసర పరిస్థితుల్లో ప్రతి సెకను ఎంతో విలువైనదని, ఆలస్యం చేయకుండా సరైన ప్రాణరక్షక చర్యలు చేపట్టడం ద్వారా బాధితుల ప్రాణాలను కాపాడవచ్చని డాక్టర్ రోహిత్ వివరించారు. ఈ రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో వైద్యులకు సీపీఆర్‌పై సైద్ధాంతిక అవగాహనతో పాటు ప్రత్యక్ష ప్రదర్శనలు, సిమ్యులేషన్ వరికరాల ద్వారా ప్రాయోగిక శిక్షణ అందించనున్నారు. వైద్య బృందంలోని సభ్యుల మధ్య సమాచార మార్పిడి, సమన్వయం, బాధ్యతల నిర్వహణ, రోగి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశాలు: స్విమ్స్‌లోని అన్ని వైద్య విభాగాల్లో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లకు సీపీఆర్ విధానాలపై సమగ్ర అవగాహన కల్పించడం. ఆకస్మిక గుండె స్పందన నిలిచిపోయిన సందర్భాల్లో తక్షణమే స్పందించి ప్రాణరక్షక చర్యలు చేపట్టేలా శిక్షణ అందించడం. -సీపీఆర్‌కు సంబంధించిన సైద్ధాంతిక పరిజ్ఞానంతో పాటు ప్రాయోగిక నైపుణ్యాలను పెంపొందించడం. -ఆసుపత్రిలో వైద్య అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వైద్య అధ్యాపకులను సిద్ధం చేయడం. -రోగి భద్రత, వైద్య సేవల నాణ్యత, అత్యవసర వైద్య సేవల ప్రమాణాలను మరింత బలోపేతం చేయడం. ఛీూాదీఎ మార్గదర్శకాలకు అనుగుణంగా వైద్య సిబ్బందికి నిరంతర శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం. ఈ సందర్భంగా డాక్టర్ గుడారు జగదీష్ మాట్లాడుతూ, "ప్రాణాలను కాపాడటంలో చికిత్స ఎంత ముఖ్యమో, చికిత్స ప్రారంభమయ్యే ముందు తీసుకునే తక్షణ చర్యలు కూడా అంతే ముఖ్యం. ఆకస్మికంగా గుండె స్పందన నిలిచిపోయినప్పుడు కొన్ని నిమిషాల ఆలస్యం కూడా తీవ్ర వరిణామాలకు దారితీయవచ్చు. సీపీఆర్‌పై అవగాహన, సరైన శిక్షణ ఉంటే ఆపదలో ఉన్న ఒక మనిషికి ప్రాణదానం చేసే అవకాశం మన చేతుల్లోనే ఉంటుంది. ప్రతి వైద్యుడు, ప్రతి ఆరోగ్య కార్యకర్త సీపీఆర్ నైపుణ్యాలను నిరంతరం అభ్యసించాలి. ప్రాణరక్షణ అనేది వైద్యుల వృత్తివరమైన బాధ్యత మాత్రమే కాదు, సమాజం పట్ల మనందరికీ ఉన్న మానవీయ బాధ్యత కూడా'' అని పిలుపునిచ్చారు.సీపీఆర్ నేర్చుకోండి ప్రాణాలను కాపాడండి .సకాలంలో స్పందించండి విలువైన ప్రాణాలను నిలబెట్టండి ఈ కార్యక్రమంలో సూవర్ స్పెషాలిటీ విభాగాలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు, వైద్యులు, సిబ్బంది పాల్గొని సీపీఆర్‌పై సైద్ధాంతిక అవగాహనతో పాటు ప్రాయోగిక శిక్షణ పొందారు.

ఇంధన పొదుపుతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం

-మెప్మా ఆధ్వర్యంలో బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాలపై అవగాహన కార్యక్రమం

తిరుపతి రూరల్ కదిలించే వార్త 02 అక్టోబర్




ఇంధన వినియోగం తగ్గించి పునరుత్పాదక వనరులను ప్రోత్సహించాలి డాక్టర్ కె. సుబ్రహ్మణ్యం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా నాయుడుపేట ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని 24, 25, 26వ వార్డులకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళలు, ప్రజలకు ఇంధన పొదుపుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారోత్సవాల్లో భాగంగా రెండో అంశమైన ఇంధనాన్ని ఆదా చేయడం అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని చేవట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాయుడుపేట ఎల్.ఏ. సాగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ కె. సుబ్రహ్మణ్యం పాల్గొని మాట్లాడుతూ.. నిత్యజీవితంలో ప్రతి ఒక్కరూ విద్యుత్ వినియోగంలో పొదుపు పాటించాలని సూచించారు. అవసరమైనప్పుడు మాత్రమే విద్యుత్ పరికరాలను వినియోగించాలని, సాధ్యమైనంత వరకు ప్రజా రవాణాను ఉపయోగించడం ద్వారా ఇంధన వినియోగాన్ని తగ్గించవచ్చని తెలిపారు. తక్కువ దూరాలకు నడవడం, సైకిల్ వినియోగించడం వల్ల ఇంధనం ఆదా కావడంతో పాటు ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందన్నారు. సౌర విద్యుత్ వినియోగాన్ని పెంచి పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించాలని సూచించారు. మెప్మా సీఏంఎం సురేంద్ర మాట్లాడుతూ.. స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థిక పొదుపుతో పాటు విద్యుత్, ఇంధన పొదుపుపైనా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. ప్రజా రవాణాను ఎక్కువగా వినియోగించడం, సౌరశక్తిని ప్రోత్సహించడం ద్వారా ఇంధన వినియోగాన్ని తగ్గించవచ్చని తెలిపారు. ఇంధన దహనం వల్ల వెలువడే కర్బన ఉద్గారాలను తగ్గించడం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై సౌర విద్యుత్ పరికరాలను ఏర్పాటు చేసుకుని పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని ప్రోత్సహించాలని కోరారు. ఇంధన వనరులను పొదుపుగా వినియోగిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించడం ద్వారా భవిష్యత్తు తరాలకు సహజ వనరులను అందించగలమని పేర్కొన్నారు. ఈ నెల 7వ తేదీ వరకు కొనసాగనున్న బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. సుస్థిర జీవనశైలి అలవాట్లను దైనందిన జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని, ఇంధన వనరులను కాపాడుకోవడంతో పాటు ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీఓలు నారాయణమ్మ, చెంచులత, రిసోర్స్ పర్సన్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

తుఫాను నేపథ్యంలో భక్తులకు అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు

-టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి

తిరుమల కదిలించే వార్త 2 నవంబర్



తిరుమలలో తుఫాను ప్రభావంతో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, అన్నప్రసాదాల పంపిణీకి అంతరాయం లేకుండా, క్యూలైన్లు బయటకు రాకుండా అన్ని ముందస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్. వెంకయ్య చౌదరి తెలిపారు. ఈ మేరకు సోమవారం తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలో గల సుధర్మ సమావేశ మందిరంలో టీటీడీలోని వివిధ విభాగాల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించడంతో పాటు, వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు వీలైనంత త్వరగా దర్శనం కల్పించాలని, సాధ్యమైనంత వరకు క్యూ లైన్లు వెలుపలకు రాకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వర్షాల కారణంగా అన్నప్రసాదాల పంపిణీకి ఎక్కడా అంతరాయం కలగకుండా అవసరమైన ప్రాంతాల్లో టార్పాలిన్లు ఏర్పాటు చేసి భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు అందించాలని సూచించారు. భక్తులు వసతి గదులు, కంపార్ట్‌మెంట్లలో సురక్షితంగా ఉండేలా తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని విద్యుత్, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఘాట్ రోడ్లలో వర్షాల కారణంగా చిన్న చిన్న రాళ్లు పడే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక అప్రమత్తతతో వ్యవహరించాలని, డౌన్ ఘాట్, అప్ ఘాట్ రోడ్లలో భద్రతా చర్యలు పటిష్టం చేయాలని సూచించారు. వర్షాల సమయంలో భక్తులు నడిచేటప్పుడు జారిపడి గాయపడే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి, అవసరమైన వారికి తక్షణ వైద్య సహాయం అందించాలని ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. భక్తులందరూ సురక్షితంగా, సులభంగా శ్రీవారి దర్శనం చేసుకుని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ స్వస్థలాలకు తిరిగి వెళ్లేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో టీటీడీ చీఫ్ ఇంజినీర్ మనోహరం, ఎస్ఇ శ్రీ వేణుగోపాల్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కుసుమకుమారి, అన్నప్రసాదం డెప్యూటీ ఈవో శ్రీ రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు

కార్తీక మాస సేవా కార్యక్రమాలకు స్వచ్ఛంద సేవకులు కావాలి

-నందిపల్లి శ్రీ నందీశ్వరాలయంలో భక్తులకు సేవలందించేందుకు యువతకు ఆహ్వానం

వేంపల్లె నవంబర్ 2 (కదిలించే వార్త):

పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని నందిపల్లి గ్రామంలోని శ్రీ నందీశ్వరాలయంలో నిర్వహించనున్న ప్రత్యేక పూజా కార్యక్రమాలు, భక్తుల సేవల కోసం స్వచ్ఛంద సేవకులు ముందుకు రావాలని ఆలయ నిర్వాహకులు పిలుపునిచ్చారు.నవంబర్ 10 నుంచి ప్రారంభమయ్యే కార్తీక మాసంలో స్వామివారి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో వారికి అవసరమైన సేవలు అందించేందుకు, పూజా కార్యక్రమాలను సజావుగా నిర్వహించేందుకు వాలంటీర్ల అవసరం ఉందని తెలిపారు.స్వామివారి సేవలో స్వచ్ఛందంగా పాల్గొనాలనే ఆసక్తి ఉన్న భక్తులు, యువకులు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని కోరారు. భక్తులకు సేవ చేయడం, ఆలయ కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం ఆధ్యాత్మికంగా ఎంతో సంతృప్తినిస్తుందని పేర్కొన్నారు.సేవ చేయడానికి ఆసక్తి ఉన్నవారు శ్రీకాంత్ మారం (ఫోన్: 6304902130) నంబర్‌ను సంప్రదించాలని ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

బ్రహ్మంగారిమఠం జడ్పిటిసి స్వతంత్ర అభ్యర్థిగా ముండ్లపాటి చంద్రశేఖర్ పోటీ

-స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి

బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త నవంబర్ 2



స్థానిక మండల పరిషత్ ప్రాంతీయ నియోజకవర్గ (జడ్పిటిసి) ఎన్నికల్లో బ్రహ్మంగారిమఠం మండలం స్వతంత్ర అభ్యర్థిగా యువ నాయకుడు ముండ్లపాటి చంద్రశేఖర్ బరిలో నిలిచారు. ఈ సందర్భంగా ఆయన తన ఎన్నికల గుర్తు "పండ్ల బుట్ట" ను కేటాయించినట్లు వెల్లడించారు. మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి వథంలో ముందుకు తీసుకెళ్లాలనే దృఢ సంకల్పంతోనే తాను పోటీ చేస్తున్నానని ఈ సందర్భంగా చంద్రశేఖర్ తెలిపారు. డబ్బులు, తాయిలాలు ఆశించి ఓట్లు కొనే రాజకీయం కాకుండా, ప్రజల దీవెనలు, నమ్మకాన్నే బలంగా మలుచుకుని ఎన్నికల బరిలోకి దిగుతున్నట్లు పేర్కొన్నారు.

-ముండ్లపాటి చంద్రశేఖర్ మాట్లాడుతూ

"సమాజంలో నిజమైన మార్పు రావాలంటే ముందుగా రాజకీయ వ్యవస్థలో మార్పు రావాలి. డబ్బుతో ఓట్లను కొనుగోలు చేసే సంస్కృతికి ప్రజలంతా స్వస్తి వలకాల్సిన సమయం ఆసన్నమైంది. ఎలాంటి స్వార్థం లేకుండా, స్థానిక ప్రజల సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా సేవ చేయడానికి మీ ముందుకు వస్తున్నాను. బ్రహ్మంగారిమఠం మండల ప్రజలందరూ నిజాయితీకి పట్టం కట్టి, 'పండ్ల బుట్ట' గుర్తుపై ఓటు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నాను" అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్వతంత్ర అభ్యర్థి ముండ్లపాటి చంద్రశేఖర్ కు మద్దతుగా వలువురు స్థానిక యువకులు, ప్రజలు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

తెదేపా గెలుపే లక్ష్యంగా జడ్పీటీసీ అభ్యర్థి ప్రచార భేరీ

-రేకులకుంట, డి. అగ్రహారంలో హోరెత్తిన ఇంటింటా ప్రచారం
-పాల్గొన్న తెదేపా జడ్పీటీసీ అభ్యర్థి నాగిపోగు పుల్లయ్య, పార్టీ నేతలు



బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త నవంబర్ 2

ప్రజల సంక్షేమం, గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతోందని తెదేపా జడ్పీటీసీ అభ్యర్థి నాగిపోగు పుల్లయ్య పేర్కొన్నారు. సోమవారం బ్రహ్మంగారిమఠం మండల వరిధిలోని రేకులకుంట, డి. అగ్రహారం గ్రామాల్లో ఆయన నాయకులతో కలిసి విస్తృతంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి నివాసితులను పలకరిస్తూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తగిన మెజార్టీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో జిల్లా తెదేపా ఉపాధ్యక్షులు,కానాల మల్లికార్జున రెడ్డి పాల్గొని ప్రచారానికి పూర్తి మద్దతు తెలిపారు. గ్రామాల్లో తెదేపా పట్ల ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని, రాబోయే రోజుల్లో తెదేపా విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

గెలుపే లక్ష్యంగా మారెడ్డి లతా రెడ్డి! ఎన్నికల ప్రచారం..



పులివెందుల రూరల్ కదిలించే వార్త నవంబర్ 2



పులివెందుల మండలంలోని నలపురెడ్డిపల్లె గ్రామంలో సోమవారం జోరుగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి పులివెందుల మాజీ జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి, ఎన్నికల ప్రచారం నిర్వహించారు పులివెందుల మండల కూటమి జడ్పీటీసీ అభ్యర్థి బొంగాని భారతి యాదవ్ తరపున గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ, కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వర్షం ఎంత తీవ్రంగా కురిసినా ప్రజల్లోకి వెళ్లి మద్దతు కూడగట్టడమే లక్ష్యంగా ప్రచారం కొనసాగించారు.ఈ ఎన్నికల ప్రచారంలో పులివెందుల మాజీ జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి తో పాటు పులివెందుల మండల టీడీపీ అధ్యక్షుడు మర్తల జగన్మోహన్ రెడ్డి, యోగానంద రెడ్డి, పులివెందుల మండల మాజీ వైస్ ఎంపీపీ విశ్వనాథ రెడ్డి, బాబు రెడ్డి తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన రీపోలింగ్

-56.89 శాతం ఓటింగ్ నమోదు

పులివెందుల కదిలించే వార్త నవంబర్ 2

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని నాలుగు వార్డుల్లో సోమవారం నిర్వహించిన రీపోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.సాయంత్రం 5:00 గంటల సమయానికి అందిన అధికారిక లెక్కల ప్రకారం మొత్తం 56.89 శాతం పోలింగ్ నమోదైనట్లు మున్సిపల్ కమిషనర్ మరియు అసిస్టెంట్ ఎలక్షన్ అథారిటీ వెల్లడించారు.
ఈ నాలుగు వార్డుల పరిధిలో మొత్తం 3,039 మంది ఓటర్లు ఉండగా వీరిలో 1,729 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

-వార్డుల వారీగా పోలింగ్ వివరాలు ఇలా ఉన్నాయి

?1వ వార్డు (పోలింగ్ స్టేషన్ నం. 1/1) మొత్తం ఓటర్లు 929 కాగా,608 ఓట్లు పోలయ్యాయి (65.45 శాతం).?3వ వార్డు (పోలింగ్ స్టేషన్ నం.3/1): మొత్తం ఓటర్లు 638 కాగా,354 ఓట్లు పోలయ్యాయి (55.49 శాతం).?7వ వార్డు (పోలింగ్ స్టేషన్ నం.7/1) మొత్తం ఓటర్లు 750 కాగా,356 ఓట్లు పోలయ్యాయి (47.47 శాతం).?8వ వార్డు (పోలింగ్ స్టేషన్ నం. 8/1) మొత్తం ఓటర్లు 722 కాగా,411 ఓట్లు పోలయ్యాయి (56.93 శాతం).?అత్యధికంగా 1వ వార్డులో 65.45 శాతం, అత్యల్పంగా 7వ వార్డులో 47.47 శాతం ఓటింగ్ నమోదైంది.పోలింగ్ ప్రక్రియ ముగియడంతో అధికారులు బ్యాలెట్ బాక్సులను పటిష్ట భద్రత నడుమ స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రెడ్డయ్య కాలనీలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం

-ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి బత్తల వెంకట శివమ్మను గెలిపించాలని నాయకుల విజ్ఞప్తి



వేంపల్లె నవంబర్ 2 (కదిలించే వార్త):
వేంపల్లి మండలంలోని రెడ్డయ్య కాలనీలో సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ అభ్యర్థి బత్తల వెంకట శివమ్మకు మద్దతుగా ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిశారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తమ పార్టీ అభ్యర్థికి మద్దతు తెలపాలని ప్రజలను అభ్యర్థించారు.ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా గోల్డ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జిత్తు పుట్టినరోజు వేడుకలు







తిరుపతి కదిలించే వార్త 2 నవంబర్

తిరుపతిలో చిన్న బజారు విధులు గోల్డ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జిత్తు అసోసియేషన్ నాయకులు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ముఖ్యఅతిథిగా డి.ఎన్.పి శ్రీనివాసులు విచ్చేసి శుభాకాంక్షలు తెలిపారు అసోసియేషన్ ప్రెసిడెంట్ సత్యనారాయణ జిత్తు కి శుభాకాంక్షలు తెలిపారు పుట్టినరోజు వేడుకలు అసోసియేషన్ నాయకులు ప్రెసిడెంట్ సత్యనారాయణ బాలాజీ జ్యువెలర్స్ సెక్రటరీ చిన్ని. బాబు. శివ. రాజేష్. రమేష్. కిరణ్ పోలీస్ అధికారులు పుట్టినరోజు వేడుకల్లో శుభాకాంక్షలు తెలిపారు తిరుపతి జర్నలిస్టులు జిత్తుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు

జె.కొత్తూరు గ్రామంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు

జగ్గంపేట నవంబర్ 2 (కదిలించే వార్త):



జె.కొత్తూరు గ్రామపంచాయతీ పరిధిలోని ఓ హెచ్ ఎస్ అర్ త్రాగునీరు మంచినీటి సరఫరాకు అనుసంధానమైన జెడ్ .రాగంపేట మంచినీటి బోరు స్టార్టర్ బోర్డు తరచూ ట్రిప్ అవుతుండటంతో ముఖ్యంగా ఎస్ సి కొత్త కాలనీకి,ఆంజనేయ స్వామి గుడి వీధి కాలనీ వాసులకు ఎస్ సి కాలనీకి, కేశిరెడ్డి వారి వీధి వాసులకు, కొత్తపేట వారికి త్రాగునీటి సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడింది.తాత్కాలికంగా చిన్నచిన్న మరమ్మతులు చేపట్టినప్పటికీ సమస్య పునరావృతమవుతూ ప్రజలకు ఇబ్బందులు ఎదురయ్యాయి.ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి గ్రామ ప్రజలకు నిరంతర మంచినీటి సరఫరా అందించాలనే లక్ష్యంతో త్రిపర్ణ శేఖర్ నిధులతో సుమారు రూ. 22,500 విలువైన బీసీఆర్ 20 హెచ్ పి నూతన స్టార్టర్ బోర్డు, ఆటో స్టార్టర్ బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ నూతన స్టార్టర్ బోర్డు ఏర్పాటు ద్వారా మంచినీటి బోరు నిక్రమంగా పనిచేసి, గ్రామ ప్రజలకు త్రాగునీటి సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులు తొలగిపోతాయని ఆశిస్తున్నాము.గ్రామ ప్రజల త్రాగునీటి సమస్య పరిష్కారానికి సహకరించిన త్రిపర్ణ శేఖర్ కి గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాము

నాలుగు దశాబ్దాల రాజకీయ చరిత్రకు చిరునామా మహమ్మద్ షబ్బీర్!

-ఎన్టీఆర్ అడుగుజాడల్లో రాజకీయ అరంగేట్రం..

-టీడీపీ జెండానే ఊపిరిగా భావించిన నాయకుడు..

-పదవులు వచ్చినా, రాకపోయినా పార్టీనే పరమావధిగా సాగిన ప్రస్థానం...

-రూ.50 లక్షల విలువైన స్థలాన్ని ఎన్టీఆర్ విగ్రహానికి అందించిన ఉదారత..

-వేంపల్లె రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక ముద్ర

వేంపల్లె నవంబర్ 2 (కదిలించే వార్త):

రాజకీయాలు అంటే కేవలం పదవులు, అధికారాలు, హోదాలు మాత్రమే కాదు.. ప్రజల మధ్య నిలబడటం, పార్టీ కష్టకాలంలో అండగా ఉండటం, నమ్ముకున్న సిద్ధాంతం కోసం ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఎదురైనా వెనుకడుగు వేయకపోవడం. రాజకీయాల్లో కాలం మారినా, ప్రభుత్వాలు మారినా, నాయకత్వాలు మారినా తన రాజకీయ ప్రస్థానానికి విరామం ఇవ్వకుండా పార్టీ వట్ల అచంచలమైన విధేయతతో ముందుకు సాగేవారే నిజమైన రాజకీయ నాయకులు. అలాంటి సుదీర్ఘ రాజకీయ అనుభవం, పోరాట పటిమ, పార్టీ పట్ల అంకితభావానికి ప్రతీకగా వేంపల్లె రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నాయకుడు రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్.1983లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి 2026 వరకు దాదాపు నాలుగు దశాబ్దాల రాజకీయ ప్రయాణాన్ని కొనసాగిస్తూ, ఎన్నో రాజకీయ పరిణామాలకు ప్రత్యక్ష సాక్షిగా నిలిచిన ఆయన ప్రస్థానం సాధారణమైనది కాదు. రాజకీయాల్లోకి వచ్చిన తొలినాళ్ల నుంచి నేటి వరకు పార్టీ జెండాను తన గుండెల్లో పెట్టుకుని ముందుకు సాగడం ఆయన ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. వేంపల్లె మండల రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం కలిగిన సీనియర్ నాయకుడిగా, కార్యకర్తలతో సన్నిహిత సంబంధాలు కలిగిన వ్యక్తిగా ఆయనకు ప్రత్యేక స్థానం ఉంది.

-ఎన్టీఆర్ రాజకీయ ప్రస్థానంతో ముడిపడిన కుటుంబ నేపథ్యం..

మహమ్మద్ షబ్బీర్ రాజకీయ ప్రస్థానం వెనుక కుటుంబ రాజకీయ నేపథ్యం కూడా ఉంది. ఆయన తండ్రి షేక్ లాల్జీ ఇమామ్ సాహెబ్‌కు స్వర్గీయ నందమూరి తారక రామారావు రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచే రాజకీయాల పట్ల ఆసక్తి, అనుబంధం ఉండేవి. మొత్తం పది మంది సంతానంలో ఏడుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఏడుగురు కుమారుల్లో మూడో సంతానమైన మహమ్మద్ షబ్బీర్ తండ్రి రాజకీయ ఆసక్తిని వారసత్వంగా స్వీకరించి తెలుగుదేశం పార్టీతో తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు.ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు, పేదల పక్షాన నిలబడాలనే ఆలోచన, బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలనే లక్ష్యాలు తనను రాజకీయాల వైపు ఆకర్షించాయని ఆయన రాజకీయ ప్రస్థానం తెలియజేస్తోంది. ఆనాటి నుంచి నేటి వరకు పార్టీతో అనుబంధాన్ని కొనసాగిస్తూ ఎన్నో తరాల రాజకీయ మార్పులను చూశారు.

-యువ నాయకుడి నుంచి రాష్ట్ర స్థాయి బాధ్యతల వరకు..

రాజకీయాల్లో అడుగుపెట్టిన కొద్ది కాలానికే తన చురుకుదనం, నాయకత్వ లక్షణాలతో గుర్తింపు పొందిన మహమ్మద్ షబ్బీర్ 1993లో తెలుగు యువత అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. యువతను రాజకీయాల్లో భాగస్వాములను చేయడం, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు.అదే ఏడాది గండికోటలో నిర్వహించిన పార్టీ శిక్షణా శిబిరంలో అప్పటి టీడీపీ అధ్యక్షుడు స్వర్గీయ ఎన్టీఆర్, పార్టీ ప్రధాన కార్యదర్శి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో శిక్షణ పొందడం ఆయన రాజకీయ జీవితంలో గుర్తుండిపోయే ఘట్టం. పార్టీ సిద్ధాంతాలు, క్రమశిక్షణ, సంస్థాగత వ్యవహారాలపై అక్కడ పొందిన అనుభవం తదుపరి రాజకీయ ప్రయాణానికి పునాదిగా నిలిచింది.1997లో వైఎస్సార్ కడప జిల్లా వర్క్ బోర్డు సభ్యుడిగా బాధ్యతలు నిర్వహించారు. 2005లో రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శిగా నియమితులై మైనారిటీ వర్గాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేశారు. వివిధ స్థాయిల్లో పార్టీ అప్పగించిన బాధ్యతలను నిర్వహిస్తూ తన రాజకీయ పరిధిని విస్తరించుకున్నారు. 2014లో వేంపల్లె మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. సుమారు ఎనిమిదేళ్లపాటు మండల అధ్యక్షుడిగా కొనసాగుతూ స్థానికంగా పార్టీ కార్యకలాపాలను సమన్వయం చేయడంలో, కార్యకర్తలను కలుపుకొని ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషించారు. అనంతరం 2018లో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టి రాష్ట్ర స్థాయి పదవిని అలంకరించారు. ఈ విధంగా స్థానిక స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వివిధ బాధ్యతలను నిర్వహించిన అనుభవం ఆయన సొంతం.

-ఎన్టీఆర్‌పై అభిమానం.. ఆస్తి కంటే ఆరాధ్య నాయకుడే ముఖ్యం!

మహమ్మద్ షబ్బీర్ రాజకీయ జీవితంలో ప్రత్యేకంగా ప్రస్తావించుకోవాల్సిన అంశం వేంపల్లెలో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు చేసిన స్థల విరాళం. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ ఎన్టీఆర్‌పై ఉన్న అపారమైన అభిమానంతో సుమారు రూ. 50 లక్షల విలువైన తన సొంత స్థలాన్ని విగ్రహ ఏర్పాటుకు అందించడం ఆయన పార్టీ పట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనంగా నిలిచింది.రాజకీయాల్లో చాలామంది నాయకులు పదవులు, హోదాలు, ఆస్తులు సంపాదించుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతుంటే, పార్టీ వ్యవస్థాపకుడి విగ్రహం కోసం విలువైన సొంత స్థలాన్ని అందించడం ఆయనకు ఎన్టీఆర్‌పై ఉన్న గౌరవాన్ని చాటిచెప్పింది. ఇది కేవలం స్థల విరాళం మాత్రమే కాదు.. పార్టీ చరిత్ర పట్ల, వ్యవస్థాపకుడి పట్ల ఉన్న అభిమానానికి ప్రతిరూపంగా ఆయన అనుచరులు అభివర్ణిస్తున్నారు.

-ఒడిదొడుకుల మధ్య చెక్కుచెదరని రాజకీయ నిబద్ధత..

నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో మహమ్మద్ షబ్బీర్ ఎన్నో ఎత్తుపల్లాలను చూశారు. రాజకీయ ప్రత్యర్థుల నుంచి ఎదురైన ఒత్తిళ్లు, కేసులు, వివిధ ప్రతికూల పరిస్థితులు ఆయన ప్రయాణంలో భాగమయ్యాయని సన్నిహితులు చెబుతున్నారు. జైలు జీవితం అనుభవించాల్సిన పరిస్థితులు ఎదురైనా వెనుకడుగు వేయకుండా పార్టీ కోసం నిలబడ్డారని వారు గుర్తుచేస్తున్నారు.రాజకీయాల్లో గెలుపోటములు సహజం. అధికారంలో ఉన్నప్పుడు నాయకుల చుట్టూ అభిమానులు, అనుచరులు చేరడం సాధారణం. కానీ ప్రతికూల పరిస్థితుల్లోనూ పార్టీని వదలకుండా నిలబడటం, కార్యకర్తలకు అండుబాటులో ఉండటం, పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం వంటి లక్షణాలే ఒక నాయకుడి నిజమైన వ్యక్తిత్వాన్ని తెలియజేస్తాయి. ఈ విషయంలో మహమ్మద్ షబ్బీర్ తనదైన రాజకీయ ముద్రను వేసుకున్నారని ఆయన అభిమానులు పేర్కొంటున్నారు.

-పదవుల కంటే పార్టీనే పెద్దది.. గుర్తింపు కోసం ఎదురుచూపులు!

1983 నుంచి 2026 వరకు సాగిన రాజకీయ ప్రస్థానంలో అనేక బాధ్యతలు నిర్వహించినప్పటికీ, తన రాజకీయ అనుభవానికి, పార్టీ కోసం చేసిన సేవలకు అనుగుణంగా మరింత ఉన్నతమైన గుర్తింపు రావాల్సి ఉందని వలువురు సీనియర్ టీడీపీ కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా వేంపల్లె మండలంలో పార్టీ కష్టకాలంలోనూ అండగా నిలిచిన



నాయకులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని వారు కోరుతున్నారు.ఒక నాయకుడు పార్టీ కోసం ఎంతకాలం పనిచేశాడు? ఎన్ని ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొన్నాడు? కార్యకర్తలకు ఎంతవరకు అండగా నిలిచాడు? పార్టీ అభివృద్ధికి ఎలాంటి సేవలు అందించాడు? అనే అంశాలను పార్టీ నాయకత్వం పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు.పదవులు ఆశించి పార్టీకి వచ్చిన వ్యక్తి కాదని, పార్టీ కోసం పనిచేస్తూ పదవులు వచ్చినా రాకపోయినా తన ప్రయాణాన్ని కొనసాగించిన నాయకుడని మహమ్మద్ షబ్బీర్ అభిమానులు చెబుతున్నారు. ఆయనకు మరింత ఉన్నత స్థాయి బాధ్యతలు కల్పిస్తే పార్టీకి, ముఖ్యంగా మైనారిటీ వర్గాల్లో పార్టీ బలోపేతానికి ప్రయోజనం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

-వేంపల్లె రాజకీయాల్లో ప్రత్యేక అధ్యాయం..

రాజకీయాల్లో ఒక తరం నాయకులు వచ్చి వెళ్లిపోతుంటారు. మరికొందరు మాత్రం తమ సేవలు, అనుభవం, పట్టుదలతో స్థానిక రాజకీయ చరిత్రలో ప్రత్యేక అధ్యాయంగా నిలిచిపోతారు. మహమ్మద్ షబ్బీర్ రాజకీయ ప్రస్థానం కూడా అలాంటి సుదీర్ఘ ప్రయాణాల్లో ఒకటిగా ఆయన అనుచరులు అభివర్ణిస్తున్నారు.ఎన్టీఆర్ కాలం నుంచి చంద్రబాబు నాయకత్వం వరకు పార్టీతో అనుబంధాన్ని కొనసాగిస్తూ, నాలుగు దశాబ్దాల రాజకీయ ప్రయాణంలో ఎన్నో పరిణామాలను ఎదుర్కొన్న ఆయనకు పార్టీ అధిష్ఠానం భవిష్యత్తులో ఎలాంటి గుర్తింపు కల్పిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.నాలుగు దశాబ్దాల సేవకు సముచిత గౌరవం దక్కాలి.. పదవుల కోసం కాకుండా పార్టీ కోసం పనిచేసిన నాయకులను గుర్తించాలి.. ఇదే ఇప్పుడు వేంపల్లెకు చెందిన పలువురు సీనియర్, ప్రాంతీయ టీడీపీ కార్యకర్తల ఆకాంక్ష. రాజకీయాల్లో పదవులు శాశ్వతం కాకపోవచ్చు.. కానీ పార్టీ కోసం చేసిన సేవలు, నమ్ముకున్న జెండా పట్ల చూపిన విధేయత మాత్రం చరిత్రలో నిలిచిపోతాయి. అలాంటి గుర్తింపు మహమ్మద్ షబ్బీర్‌కు మరింత ఉన్నత స్థాయిలో దక్కాలని ఆయన అభిమానులు కోరుకుంటున్నారు.

30 ఏళ్ల ప్రజా సేవ.. అభివృద్ధే లక్ష్యంగా కందుల చిట్టిబాబు



గండేపల్లి నవంబర్ 2 (కదిలించే వార్త):
గ్రామ సర్పంచ్ గా సుమారు మూడు దశాబ్దాల పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ, గ్రామాభివృద్ధికి కృషి చేసిన నాయకుడిగా కందుల చిట్టిబాబు తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం గండేపల్లి మండల వైస్ ఎంపీపీ అభ్యర్థిగా బరిలో ఉన్న ఆయన.. జెడ్ రాగంపేటలో చేసిన అభివృద్ధి, ప్రజా సేవా కార్యక్రమాలను ప్రచారంలో ప్రజలకు వివరిస్తున్నారు.కందుల చిట్టిబాబు గతంలో పంచాయతీ బోర్డు ప్రెసిడెంట్‌గా, వైస్ ప్రెసిడెంట్‌గా, గండేపల్లి మండలం ఆత్మ కమిటీ చైర్మన్‌గా, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా వివిధ బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం మండల పరిషత్ వైస్ ఎంపీపీ పదవికి పోటీ చేస్తున్నారు. ఆయనకు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇటీవల జెడ్ రాగంపేటలో ఆయన ఆధ్వర్యంలో కూటమి ఎన్నికల ప్రచార సమన్వయ సభ కూడా నిర్వహించారు.

- గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర

సర్పంచిగా ఉన్న సమయంలో గ్రామంలో మట్టి రోడ్లు లేకుండా



అన్ని ప్రధాన వీధుల్లో సీసీ రోడ్లు వేయించేందుకు కృషి చేశారని స్థానికులు చెబుతున్నారు. ఇటీవల మెయిన్ రోడ్డుకు కూడా సీసీ రోడ్డు నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకున్నారు. గ్రామంలోని వలు ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయించడంతో పాటు వీధి విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు ఏర్పాటు చేయడంలో చొరవ చూపారు.ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా తన తల్లి పేరుతో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయించారు. ఎస్సీ పేటలో ప్రత్యేకంగా వాటర్ బోర్ ఏర్పాటు చేయించడంతో పాటు గ్రామంలో ఎక్కడైనా తాగునీటి సమస్య తలెత్తితే వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి సమస్య పరిష్కారానికి కృషి చేసేవారని స్థానికులు గుర్తుచేస్తున్నారు.

- సొంత భూమిని ప్రజా అవసరాలకు అందజేత

గ్రామ అభివృద్ధి కోసం తన సొంత భూమిని కూడా అందజేసినట్లు స్థానికులు చెబుతున్నారు. సుమారు 50 సెంట్ల స్థలాన్ని సచివాలయ నిర్మాణానికి ఇవ్వడంతో పాటు, గతంలో పాత పంచాయతీ భవనం కోసం కూడా స్థలం అందించారు. రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్ వంటి ప్రజా అవసరాల నిర్మాణాలకు కూడా తన స్థలాన్ని అందించినట్లు పేర్కొంటున్నారు.నాయి బ్రాహ్మణుల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం సమకూర్చడంలో, ఆర్థికంగా కూడా సహకరించినట్లు స్థానికులు చెబుతున్నారు.

- పేదలకు అండగా.. రైతులకు సహకారం

పెన్షన్లు, గృహ రుణాలు, పేదలకు ఇళ్ల స్థలాలు వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా తన వంతు సహకారం అందించేవారని గ్రామస్తులు చెబుతున్నారు. గ్రామంలో ఎవరైనా మరణిస్తే కుటుంబ సభ్యులకు బియ్యం, ఆర్థిక సహాయం అందించేవారని, పేద కుటుంబాల వివాహాలకు వ్యాన్‌తో పాటు అవసరమైన ఆర్థిక సహాయం చేసేవారని పేర్కొంటున్నారు.రైతులకు కూడా అవసరమైన సమయంలో అండగా నిలిచేవారని, వంట పొలాల్లో నీటి సమస్య ఏర్పడి పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చినప్పుడు నీటి సదుపాయం కల్పించేందుకు సహకరించేవారని రైతులు గుర్తుచేస్తున్నారు.

- ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా..

గ్రామంలో ఏ సమస్య వచ్చినా ప్రజలు తనను సంప్రదిస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు ప్రయత్నించేవారని ఆయన అనుచరులు చెబుతున్నారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, సంక్షేమ పథకాలు వంటి అంశాల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా స్పందించడం తన రాజకీయ ప్రస్థానంలో ప్రధాన భాగమని కందుల చిట్టిబాబు పేర్కొంటున్నారు.మూడు దశాబ్దాలుగా గ్రామస్థాయిలో కొనసాగుతున్న తన ప్రజా సేవా అనుభవాన్ని మండల స్థాయిలో కూడా కొనసాగించాలనే లక్ష్యంతో వైస్ ఎంపీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

గండేపల్లిలో జోరుగా కూటమి అభ్యర్థుల ప్రచారం

గండేపల్లి నవంబర్ 2 (కదిలించే వార్త):
గండేపల్లి లో కూటమి అభ్యర్థుల ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుంది.గండేపల్లి ఎంపీటీసీ-1 స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి అభ్యర్థి లంజపల్లి దేవి గ్రామంలో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలోని ప్రతి వీధిలో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలిసి మద్దతు కోరారు.?ప్రచారంలో భాగంగా ఆమె ప్రజలకు ఎన్నికల కరపత్రాలు పంపిణీ చేసి, సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.కూటమి అభ్యర్థిగా తనకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, వృద్ధులు మరియు మహిళలు ఆమెకు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.?ఈ కార్యక్రమంలో కూటమికి చెందిన పలువురు ముఖ్య నాయకులు, జనసేన, టీడీపీ,



బీజేపీ కార్యకర్తలు మరియు మహిళా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

మల్లేపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన తుమ్మలపల్లి రమేష్









గండేపల్లి నవంబర్ 2 (కదిలించే వార్త):

జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్పీటీసీ అభ్యర్థి మంగిన ధనలక్ష్మి శ్రీనివాస్ తో పాటు ఎంపీటీసీ అభ్యర్థుల తరపున ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహిస్తూ, కూటమి అభ్యర్థులను గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు.గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కూటమి అభ్యర్థులకు తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తుమ్మలపల్లి రమేష్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు

కాంగ్రెస్‌కు పెరుగుతున్న ప్రజాదరణ స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతాం

-కాంగ్రెస్ నేతల ధీమా

జగ్గంపేట నవంబర్ 2 (కదిలించే వార్త):

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజలకు, రైతులకు, పేదలకు న్యాయం జరుగుతుందని జగ్గంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మరోతి శివ గణేష్ అన్నారు. సోమవరం కాకినాడ జిల్లా జగ్గంపేట లో సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. కాకినాడ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున చంద్రమౌళి వెంకటరత్నం పోటీకి సిద్ధమవుతున్నారని తెలిపారు. నాలుగు మండలాల పరిధిలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు పలువురు అభ్యర్థులు ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకూ ప్రజల మద్దతు పెరుగుతోందని అన్నారు. కేంద్ర మాజీ మంత్రి ఎం.ఎం. పల్లంరాజు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతోందని నాయకులు తెలిపారు.ఇటీవల తుఫాన్ల కారణంగా నష్టపోయిన రైతులకు, బాధితులకు నష్టపరిహారం త్వరగా అందించాలని వారు డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తోందని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేదలకు, రైతులకు న్యాయం జరుగుతుందని నాయకులు పేర్కొన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలనే ఆకాంక్ష ప్రజల్లో ఉందన్నారు. బీజేపీ పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య ప్రజలపై భారం పడుతోందని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో అమలు చేసిన ఉపాధి హామీ వంటి పథకాలు పేదలకు ఎంతో ఉపయోగపడ్డాయని గుర్తుచేశారు. అలాగే పోలవరం ప్రాజెక్టు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై కాంగ్రెస్ నాయకులు విమర్శలు గుప్పించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో పోలవరం ప్రాజెక్టు అభివృద్ధికి ప్రాధాన్యత లభించిందని, అనంతరం ప్రాజెక్టు పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగలేదని ఆరోపించారు. జాతీయ ప్రాజెక్టుగా ఉన్న పోలవరాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి, సంక్షేమం, ఉపాధి అవకాశాల కోసం కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశం ఇవ్వాలని నాయకులు పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి ప్రజా ప్రభుత్వానికి బాటలు వేయాలని కోరారు.





ప్రత్తిపాడులో హోరెత్తిన కూటమి ఎన్నికల ప్రచారం



-యాళ్ల మంగాదేవి జగదీష్, రొంగల సత్యనారాయణ మోర్త పార్వతి లాజర్‌కు మద్దతుగా ప్రచారం

-అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఎమ్మెల్యే సత్యప్రభ భారీ రోడ్‌షో..

-అడుగడుగునా పూలవర్షం, హారతులతో ఘన స్వాగతం

-అభివృద్ధి చేశాం.. చేస్తున్నాం.. చేస్తూనే ఉంటాం అంటూ ప్రజల్లోకి ఎమ్మెల్యే సత్యప్రభ

-భారీ మెజారిటీ సాధనే లక్ష్యంగా కూటమి శ్రేణుల్లో జోష్

ప్రత్తిపాడు,నవంబర్ 2(కదిలించే వార్త):

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో కూటమి పార్టీల ఎన్నికల ప్రచారం హోరెత్తుతోంది. అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రచార బరిలోకి దిగి భారీ రోడ్‌షో నిర్వహించారు. ఎంపీపీ అభ్యర్థి యాళ్ల మంగాదేవి జగదీష్, జడ్పీటీసీ అభ్యర్థి రొంగల సత్యనారాయణ, ఎంపీటీసీ-1 అభ్యర్థి మోర్త పార్వతి లాజర్‌తో కలిసి గ్రామంలో విస్తృతంగా పర్యటిస్తూ కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. రోడ్‌షోకు గ్రామంలో అడుగడుగునా అపూర్వ స్పందన లభించింది. పలు ప్రాంతాల్లో మహిళలు ఎమ్మెల్యే సత్యప్రభతో పాటు అభ్యర్థులకు పూలమాలలు వేసి, హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ప్రజల నీరాజనాలు, కార్యకర్తల నినాదాలతో ప్రచార ర్యాలీ ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే ఎన్నికల్లో శ్రీరామరక్షగా నిలుస్తాయని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, రానున్న రోజుల్లోనూ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని భరోసా ఇచ్చారు. అభివృద్ధి చేశాం.. చేస్తున్నాం.. చేస్తూనే ఉంటాం అంటూ కూటమి ప్రభుత్వ ప్రగతి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. కూటమి అభ్యర్థుల గెలుపు లాంఛనమే అన్న ధీమాతో ఆగకుండా, భారీ మెజారిటీ సాధించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే సత్యప్రభ ప్రచారాన్ని మరింత ఉధృతం చేశారు. ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణ కూటమి శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల శాఖ వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు,కూటమి నాయకులు యాళ్ల విశ్వేశ్వరరావు, యర్రాబత్తుల గోవిందు నాయుడు, అంబటి బుజ్జి, గోపిశెట్టి శ్రీను, పోలిశెట్టి శ్రీనివాస్, వెలుగుల నాని, శెట్టిబత్తుల వీరబాబు, మదినే దొరబాబు, రావూరి తాతాజీ, గోడె హరీష్, శెట్టిబత్తుల నాని, సూర్నీడి వెంకటేష్, బొబ్బర ప్రసాద్‌తో పాటు భారీ సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.






ప్రచారంలోదూసుకుపోతున్న కూటమి అభ్యర్థులు

గండేపల్లి, నవంబర్ 1 (కదిలించే వార్త) :

గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం ఎన్నికల ప్రచారం ముమ్మరంగా కొనసాగింది. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జగ్గంపేట జనసేన ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ ప్రచారంలో పాల్గొని కూటమి అభ్యర్థులకు మద్దతుగా ఓటర్లను కలుసుకున్నారు.మల్లేపల్లి ఎంపీటీసీ-1 అభ్యర్థి గంటా నాగసాయి వరలక్ష్మి, జడ్పీటీసీ అభ్యర్థి మంగిన గన్ని లక్ష్మి శీను కి గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వారు ఓటర్లను కోరారు. గ్రామాభివృద్ధి, సంక్షేమం, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వం కోసం కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ప్రచారంలో వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ.. కూటమి అభ్యర్థులు ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు కృషి చేసే వ్యక్తులని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు.అనంతరం ఎంపీటీసీ-1 అభ్యర్థి గంటా నాగసాయి వరలక్ష్మి మాట్లాడుతూ.. మల్లేపల్లి గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు తనపై ఉంచుతున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మల్లేపల్లి గ్రామంలో నాగసాయి వరలక్ష్మికి లభిస్తున్న ప్రజా స్పందనపై స్థానికంగా చర్చ జరుగుతోందని, ఆమెకు మద్దతుగా ప్రచారంలో ప్రజలు స్పందిస్తున్నారని స్థానిక విశ్లేషకులు పేర్కొంటున్నారు. ప్రచార స్పందనలో భాగంగా ఎంపీటీసీ-1 స్థానంలో ఆమెకు గణనీయమైన మెజార్టీ వచ్చే అవకాశం ఉందని వారి అంచనా.ఈ ప్రచార కార్యక్రమంలో దొమ్మ శ్రీను, కాటేపల్లి భద్రం, దిడ్డి చిన్న శ్రీను, వెల్ది చిన్న, తెలగరెడ్డి భద్రం, తెలగరెడ్డి ప్రకాశం, తలారి బాబురావు తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






పరిపూర్ణానంద స్వామి వారి జన్మదినం సందర్భంగా నారాయణ సేవ





అనంతపురం, కదిలించే వార్త, నవంబర్ 02 :

సనాతన హిందూ ధర్మ పరిరక్షణ మరియు శ్రీ పీఠం వ్యవస్థాపకులు శ్రీ పరిపూర్ణానంద స్వామి వారి 54వ జన్మదినం సందర్భంగా సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు వచ్చే రోగుల సహాయకులకు నారాయణ సేవ నిర్వహించారు దాదాపు 300 మందికి వివిధ రకాల పిండి వంటలతో సంతృప్తికరంగా అన్న ప్రసాదాన్ని అంది ంచారు. ఈ సందర్భంగా సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డా విజయ సాయికుమార్ మాట్లాడుతూ దేశంలో హిందూ ధర్మ పరిరక్షణ మరియు ప్రవచనాలతో ఎంతోమంది హిందువులకు ఆత్మస్థైర్యం, ఆధ్యాత్మిక భావనలు పూజలు,ప్రవచనం, మరియు హోమాల ద్వారా ధర్మ పరిరక్షణ కొరకు కృషి చేస్తున్న పూజ గురుదేవులు శ్రీ పరిపూర్ణానంద స్వామి వారి జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరము ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. కాకినాడ శ్రీపీఠంలో దసరా నవరాత్రుల్లో గత నాలుగు సంవత్సరాలుగా వందకోట్ల కుంకుమార్చన చేస్తూ ఇప్పటికి 400 కోట్లు దేశంలో ఎవరు చేయరని ఎవరు చేయలేదని ఆయన తెలిపారు. .కార్యక్రమంలో సాయి ట్రస్ట్ బృందం రాఘవేంద్ర విజయభాస్కర్ రెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.



రామయ్యపాలెంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఇంటింటి ప్రచారం!

-జడ్పీటీసీ అభ్యర్థి గొర్రెల భవాని శివ, ఎంపీటీసీ తాళ్లూరు మధు కుమార్ ప్రచారం



గండేపల్లి నవంబర్ 2 (కదిలించే వార్త):

కాకినాడ జిల్లా గండేపల్లి మండలం రామయ్యపాలెం గ్రామంలో జడ్పీటీసీ అభ్యర్థి గొర్రెల భవాని శివ ఎంపీటీసీ అభ్యర్థి తాళ్లూరు మధు కుమార్ ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి వీధిలో పర్యటిస్తూ ప్రజలను, ఓటర్లను నేరుగా కలిసి తమ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ అభ్యర్థి గొర్రెల భవాని శివ మరియు ఎంపీటీసీ అభ్యర్థి తాళ్లూరు మధు కుమార్ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఇంటింటికీ వెళ్లి తమ అభ్యర్థిత్వాన్ని పరిచయం చేస్తూ ప్రజల మద్దతు కోరారు. ఎన్నికల నేపథ్యంలో గ్రామంలో అభ్యర్థుల ప్రచారం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

శ్రీరంగపట్నం ఎంపీటీసీ-1 కూటమి అభ్యర్థి విజయానికి కంబాల ప్రచారం

-సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి



రాజానగరం నవంబర్ 2 (కదిలించే వార్త):

రాజానగరం, నియోజకవర్గం, కోరుకొండ మండలం, శ్రీరంగపట్నం ఎంపీటీసీ-1 కూటమి టీడీపీ అభ్యర్థి బిశెట్టి శ్రీను విజయాన్ని ఆకాంక్షిస్తూ విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్‌పీ-1 కంబాల శ్రీనివాసరావు గారు ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కూటమి అభ్యర్థి బిశెట్టి శ్రీనుతో కలిసి ఆయన గ్రామంలోని ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కూటమి ఎంపీటీసీ-1 అభ్యర్థి బిశెట్టి శ్రీనుకు ప్రజల మద్దతు తెలిపి, సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని శ్రీరంగపట్నం గ్రామ ప్రజలు, మహిళలను కోరారు.కూటమి అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఇర్రిపాకలో వైసీపీ విస్తృత ప్రచారం

-వైసీపీ ని అధిక మెజారిటీ తో గెలుపించాలని ఓటర్లకు విజ్ఞప్తి





జగ్గంపేట నవంబర్ 2 (కదిలించే వార్త):

కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ మంత్రి నేతృత్వంలో జడ్పీటీసీ అభ్యర్థిగా పార్టీ బలవరిచిన రావుల గణేష్ రాజా, ఎంపీటీసీ అభ్యర్థి చనిపోయిన నాగతో కలిసి ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు గత ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందని పేర్కొన్నారు. అనంతరం కూటమి ప్రభుత్వ పాలనపై నాయకులు విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు లభించిన ఆదరణ, స్వేచ్ఛ ప్రస్తుతం కనిపించడం లేదని ఆరోపించారు. ముఖ్యంగా చర్చిలు, పాస్టర్ల సమస్యల పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ పేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తుందని నాయకులు పేర్కొన్నారు. రాష్ట్రంలో మళ్లీ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తేనే పేదలకు సంక్షేమ ఫలాలు మరింతగా అందుతాయని అన్నారు. ఈ ఎన్నికల్లో ఓటర్లు తమ అమూల్యమైన ఓటును వైఎస్సార్‌సీపీ ఎన్నికల గుర్తు ఫ్యాన్‌కు వేసి, పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రామవరం ప్రాంతానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గొట్లూరు ఎంపీటీసీ స్థానం టీడీపీ అభ్యర్థి

విజయానికి హరీష్ బాబు ఎన్నికల ప్రచారం

-సైకిల్ గుర్తుకు ఓటేసి తాడిమర్రి శ్రీనివాసులను గెలిపించండి -- హరీష్ బాబు విజ్ఞప్తి

గొట్లూరు అభివృద్ధికి ఎన్డీఏ అభ్యర్థికి అండగా నిలవండి -- హరీష్ బాబు పిలుపు...









ధర్మవరం రూరల్, కదిలించే వార్త, నవంబర్ 02:--

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ధర్మవరం నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది. ఇందులో భాగంగా ధర్మవరం రూరల్ మండలం గొట్లూరు గ్రామ ఎంపీటీసీ స్థానానికి తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేస్తున్న తాడిమర్రి శ్రీనివాసులు ఆహ్వానం మేరకు మంత్రి సత్యకుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు గొట్లూరు గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి తాడిమర్రి శ్రీనివాసులతో కలిసి హరీష్ బాబు గ్రామంలోని ప్రజలను కలుసుకుంటూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక ఓటర్లను నేరుగా కలిసి అభ్యర్థికి మద్దతు తెలియజేయాలని, సైకిల్ గుర్తుపై ఓటు వేసి తాడిమర్రి శ్రీనివాసులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వాన్ని ప్రజలు ఆదరించాలని హరీష్ బాబు కోరారు. గొట్లూరు గ్రామ అభివృద్ధికి కృషి చేసే తాడిమర్రి శ్రీనివాసులకు తమ విలువైన ఓటు వేసి ఎంపీటీసీగా గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని హరీష్ బాబు పిలుపునిచ్చారు.ం

కసుకర్రు ఎంపీటీసీ ప్రచారంలో రూత్ రాణి.

పొన్నూరు, నవంబర్ 02 (కదిలించే వార్త)



పొన్నూరు రూరల్ కసుకర్రు, గ్రామంలో నిర్వహించిన ఎంపీటీసీ అభ్యర్థి కంచర్ల కిరణ్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పొన్నూరు డాక్టర్ నల్లమోతు రూతు రాణి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు జిల్లా మహిళా ఎగ్జిక్యూటివ్ మెంబర్ వాసు మల్ల సరళ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలను కలుసుకుంటూ ఐదో తారీకు జరగబోయే ఎన్నికలలో జడ్పిటిసి ఎంపీటీసీ అభ్యర్థులకు తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తు పై వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని, పోటీలో ఉన్న అభ్యర్థులను దీవించి, ఆశీర్వదించాలని కోరుతూ పాల్గొన్నారు.ఈ ప్రచార కార్యక్రమానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. భారీ సంఖ్యలో ప్రజలు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొని ప్రచారానికి తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జడ్పిటిసి ఎంపీటీసీ ప్రచారం పాల్గొన్న అంబటి మురళి.

పొన్నూరు, నవంబర్ 02 (కదిలించే వార్త)



పొన్నూరు నియోజకవర్గం చేబ్రోలు మండల, సుద్దపల్లి గ్రామంలో నిర్వహించిన జడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జడ్పిటిసి ఎంపీటీసీ అభ్యర్థులతో కలిసి గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయకులు, మండల అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొని కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మీ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తు మీద ఈనెల 5వ తారీఖున జరిగే ఎలక్షన్లో ఓటు వేసి వైఎస్ఆర్సిపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

కరెంటు నీరు ఆదాపై అవగాహన. తెనాలి,

నవంబర్ 02 (కదిలించే వార్త)



సుస్థిర జీవన శైలి వారోత్సవాలలో భాగంగా తెనాలిలో రెండవ రోజు ప్రోగ్రామ్ లో ఒక గంట సేపు కరెంటుఆపి ఫ్యాన్లు, లైట్లు లేకుండా విద్యుత్తు ఆదా గురించి ఎంఎస్ నందు చెప్పడం జరిగింది. నీటి ఆదా గురించి కూడా కుళాయిలు ఎప్పటికప్పుడు కట్టేయడం, వ్యర్థంగా నీటిని పారబోయకుండా అవసరం ఉన్నంత వరకే వాడుకోవాలి అని తెలియ చేసి ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం తెనాలి ఏపిఎం కె జయశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.

ముదిగుబ్బలో మంత్రి సత్యకుమార్, ఎంపీ పార్థసారథి ఎన్నికల ప్రచారం











-ముదిగుబ్బలో ఎన్డీఏ ప్రచార జోరు.. అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రజలతో మాట్లాడిన మంత్రి

-ముదిగుబ్బ మండల ఎన్డీఏ అభ్యర్థులకు ప్రజల ఆశీస్సులు కోరిన మంత్రి సత్యకుమార్ యాదవ్

-ముదిగుబ్బ అభివృద్ధి ప్రణాళికలను వివరిస్తూ.. ఎన్డీఏ అభ్యర్థులకు మద్దతు కోరిన మంత్రి సత్యకుమార్ యాదవ్

-జిల్లేడు బండ రిజర్వాయర్ పూర్తి చేసి 23 వేల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యం... మంత్రి సత్యకుమార్

-హెచ్ఎన్ఎస్ఎన్ కాలువల లైనింగ్‌కు రూ.41 కోట్లు.. ముదిగుబ్బ అభివృద్ధిపై మంత్రి వివరణ....

ముదిగుబ్బ, కదిలించే వార్త, నవంబర్ 02:--

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ముదిగుబ్బ మండలంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల తరపున రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యాశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్, హిందూపురం ఎంపీ పార్థసారథి తో కలిసి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ముదిగుబ్బ మండల జెడ్పీటీసీ బీజేపీ అభ్యర్థి గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్, ముదిగుబ్బ-1 ఎంపీటీసీ టీడీపీ అభ్యర్థి తుమ్మల నాయుడు, స్థానిక ఎన్డీఏ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ నుంచి ఎన్టీఆర్ కూడలి వరకు మంత్రి, ఎంపీతో పాటు కూటమి నాయకులు ర్యాలీ నిర్వహించారు. మార్గమధ్యంలో వట్టణ ప్రజలను కలుసుకుని మాట్లాడారు. అనంతరం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ముదిగుబ్బ మండలంలోని వట్టణ, ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించడం, రైతులకు సాగునీటి వసతి మెరుగుపరచడం, ప్రజలకు తాగునీరు, మెరుగైన రహదారులు, వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడం వంటి అభివృద్ధి లక్ష్యాలపై మంత్రి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు.

-ముదిగుబ్బ అభివృద్ధికి చేపట్టిన పనులపై మంత్రి వివరణ....

ఈ సందర్భంగా ముదిగుబ్బ మండలంలో ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి పనులు, మంజూరైన నిధులు, భవిష్యత్తులో ప్రతిపాదించిన ప్రాజెక్టుల గురించి మంత్రి ప్రజలకు వివరించారు. ముఖ్యంగా విద్యుత్, తాగునీరు, సాగునీరు, రహదారులు, వైద్య, విద్యా రంగాల్లో చేపట్టిన పనులను ప్రస్తావించారు.... గుంజేపల్లిలో రూ.5 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు చేయడంతో పాటు, రూ.56.58 కోట్లతో విద్యుత్ ఫీడర్ల అభివృద్ధి పనులు, వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ల వంపిణీ, పాత విద్యుత్ స్తంభాల మార్పు పనులు చేపట్టినట్లు తెలిపారు. జల్ జీవన్ మిషన్ కింద 174 పనులకు రూ.13.63 కోట్లు, జల్ జీవన్ మిషన్-×× కింద 88 పనులకు రూ.14.58 కోట్లు కేటాయించినట్లు వివరించారు. జిల్లేడు బండ రిజర్వాయర్ పూర్తి కోసం సుమారు రూ.448.33 కోట్ల నిధుల కేటాయింపునకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామని, ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 23 వేల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యం ఉందని తెలిపారు. ముదిగుబ్బ పరిధిలో 14 కిలోమీటర్ల హెచ్ఎన్ఎస్ఎన్ కాలువల లైనింగ్ పనులకు రూ.41 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. ముదిగుబ్బ--దొరిగల్లు, మల్లేవల్లి--పి.కొట్టాల, మలకవేముల--పి.కొట్టాల తదితర రహదారుల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడంతో పాటు పల్లె పండుగ కింద రూ.4 కోట్లతో పనులు చేపట్టినట్లు వివరించారు. ముదిగుబ్బ వీహెచ్‌సీ ఆధునీకరణకు రూ.1.69 కోట్లు మంజూరు చేయగా, రూ.50 లక్షలతో బ్లాక్ వీహెచ్‌సీ నిర్మాణం పూర్తయిందని తెలిపారు. పాఠశాలల మరమ్మతులు, విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ, పరీక్ష ఫీజుల సహాయం, పశువుల ఆసుపత్రులకు నూతన భవనాలు, మొబైల్ టవర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం వంటి కార్యక్రమాలను కూడా ప్రస్తావించారు. అనంతరం ముదిగుబ్బ మండల ఎన్డీఏ కూటమి తరపున పోటీ చేస్తున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులందరిని సైకిల్, కమలం గుర్తులపై ఆశీర్వదించాలని మంత్రి మరోసారి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమాన్ని చూసి ఓటు వేయండి







-ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రజలకు విజ్ఞప్తి

-కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాల్లో విస్తృతంగా ప్రచారం

-ప్రచారంలో పాల్గొన్న ఎంపీ పార్థసారథి

-సూపర్ సిక్స్ తో పాటు పరిశ్రమలు తీసుకొచ్చామన్న ఎంపీ పార్థసారథి

రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, నవంబర్ 02 :

రెండున్నరేళ్లలో చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలను చూసి ఓటువేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగింది. కనగానపల్లి మండలంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో హిందూపురం ఎంపీ పార్థసారథి పాల్గొన్నారు. కోనాపురం, కనగానపల్లి గ్రామాలతో పాటు చెన్నేకొత్తపల్లి మండలం ముష్టికోవెల, న్యామద్దల, వెంకటంపల్లి, చెన్నేకొత్తపల్లి గ్రామాల్లో టీడీపీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా భారీ ర్యాలీలు, రోడ్ షోలు నిర్వహించారు. చెన్నేకొత్తపల్లి మండలం సుబ్బరాయునిపల్లి నుంచి ముష్టికోవెల గ్రామం వరకు రోడ్డుపై పూలు చల్లి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కనగానపల్లి మండల జడ్పీటీసీ అభ్యర్థి సాకే పోతలయ్య, కోనాపురం ఎంపీటీసీ అభ్యర్థి కురుబ శివలింగ, కనగానపల్లి ఎంపీటీసీ అభ్యర్థి బోయ దాసరి పార్వతి, చెన్నేకొత్తపల్లి జడ్పిటిసి అభ్యర్థి శివలక్ష్మి, ముష్టికోవెల ఎంపిటిసి అభ్యర్థి నాగలక్ష్మమ్మ, న్యామద్దల ఎంపీటీసీ-1 అభ్యర్థి రాములమ్మ, న్యామద్దల ఎంపీటీసీ-2 అభ్యర్థి పెద్దన్న, చెన్నేకొత్తపల్లి ఎంపీటీసీ-1 అభ్యర్థి మాడెం సూర్యనారాయణ రెడ్డి, వెంకటంపల్లి ఎంపీటీసీ అభ్యర్థి వై.అరుణ గార్లతో పాటు పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రచారంలో ఎమ్మెల్యే సునీతకు అనూహ్య స్పందన వచ్చింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ తాను గతంలో మంత్రిగా ఉన్నప్పటి కంటే ఇప్పుడే ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో ఎక్కువ అభివృద్ధి పనులు చేస్తున్నానన్నారు. రైతులకు సాగునీరు అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో పెద్ద ఎత్తున చెరువులకు నీరు ఇచ్చామన్నారు. పేరూరు ప్రాజెక్టుకు భూమి ఇచ్చిన రైతులకు వూర్తి పరిహారం అందిస్తున్నట్టు తెలిపారు. అలాగే గతంలో తెగిపోయిన రెడ్డివారికుంట చెరువును రూ. 90 లక్షలతో పునర్నిర్మించామని.. కోనాపురం గ్రామంలో రూ.1కోటి 10లక్షలతో సీసీ రోడ్లు వేయడంతో పాటు, ఏ కాలనీకి ఏ రోడ్డు కావాలన్నా మంజూరు చేసి పూర్తి చేశామన్నారు. ఇలా చేసిన పనుల గురించి గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసి ఓట్లు వేయించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. మహిళలకు, దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం, ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం కింద రూ. 15వేలు, మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు ఇచ్చామన్నారు. గత ప్రభుత్వంలో తొలగించిన పింఛన్లను కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి మళ్లీ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. స్థానికంగా మరికొన్ని సమస్యలు తన దృష్టికి వచ్చాయని, ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికలు ముగిసిన వెంటనే వాటన్నింటినీ పరిష్కరిస్తానన్నారు. పరిటాల రవి ఉన్నప్పటి నుండి నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలు విభేదాలను పక్కన పెట్టి కలిసికట్టుగా ఉండి జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. పరిటాల రవి హయాం తర్వాత ఇప్పటి వరకు కనగానపల్లి జడ్పీటీసీ గెలవ లేదని.. ఈసారి ఆ గెలుపు చూపిస్తామన్నారు. కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాల్లో అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త, నాయకుడు వని చేయాలన్నారు. మంగళవారం సాయంత్రం వరకే ప్రచారం ఉంటుందని.. ఎవరూ సమయాన్ని వృథా చేయవద్దన్నారు. ఇదే వేదికపై రాప్తాడులో జరిగిన బాలికపై ఉన్మాది ఘటన గురించి పరిటాల సునీత ప్రస్తావిస్తూ, ఆ దారుణంపై మంత్రి లోకేష్ చలించిపోయారన్నారు. ఆ బాలిక దేవుని దయ వలన త్వరగా కోలుకుని తిరిగి రావాలని నియోజకవర్గ ప్రజలంతా కోరుకుంటున్నారన్నారు. మరోవైపు హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ 'సూపర్ సిక్స్' వథకాలను పకడ్బందీగా అమలు చేస్తోందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామాల్లో మౌలిక వసతులు, రహదారుల నిర్మాణానికి నిధులు ఇచ్చామన్నారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షిస్తూ సరికొత్త పరిశ్రమలను తీసుకువస్తున్నామని వివరించారు. ఈ పరిశ్రమల ద్వారా నియోజకవర్గంలోని యువతకు స్థానికంగానే వందలాది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. రాబోయే రోజుల్లో గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలన్నా, కేంద్ర, రాష్ట్ర నిధులు నేరుగా పల్లెలకు చేరాలన్నా ఓటర్లంతా కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాల్లోని కూటమి జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

అనంతపురం రూరల్ పరిధిలో ఎమ్మెల్యే దగ్గుపాటి ముమ్మర ప్రచారం











-రాజీవ్ కాలనీ, రుద్రంపేట పంచాయతీలలో హోరెత్తిన కూటమి ప్రచారం

-ఎమ్మెల్యే దగ్గుపాటి రోడ్ షో కు అనూహ్య స్పందన

-గత వైసిపి ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేసిందన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం, కదిలించే వార్త, నవంబర్ 02 :

అనంతపురం నియోజకవర్గ పరిధిలోని స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం హోరెత్తింది. రాజీవ్ కాలనీ, రుద్రంపేట పంచాయతీల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. రాజీవ్ కాలనీ వంచాయతీ పరిధిలో నిర్వహించిన ఎంపీటీసీ-1, ఎంపీటీసీ-2 ఎన్నికల ప్రచారంలో నిర్వహించిన భారీ రోడ్ షోకు మంచి స్పందన కనిపించింది. తెలుగుదేశం పార్టీ శ్రేణులు, కూటమి నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే స్థానికులతో నేరుగా మమేకమై, కూటమి మద్దతుతో బరిలో నిలిచిన ఎంపీటీసీ-1 అభ్యర్థి అశ్విని, ఎంపీటీసీ-2 అభ్యర్థి రమీజా బీలకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అలాగే సాయంత్రం రుద్రంపేట బైపాస్ నుంచి ఈ ప్రచార ర్యాలీ ప్రారంభమైంది. అక్కడి నుండి చంద్రబాబునగర్ మీదుగా ఎంపీటీసీ 3 నిర్మల ఫరూక్ నగర్, వంతుల కాలనీ, మరియు ఎంపీటీసీ 4 డిష్ రూం రెండవ ఆటో స్టాండ్ వరకు రోడ్ షో సాగింది. రుద్రంపేటలోని ఎంపిటిసి 2 ఏకగ్రీవం కాగా, ఎంపిటిసి 1 అభ్యర్థి రామాంజినమ్మ, ఎంపీటీసీ 3 అభ్యర్థి సాకే అంజి, ఎంపిటిసి4 అభ్యర్థి రాజేశ్వరిలకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. అనంతపురం రూరల్ జడ్పీటీసీ అభ్యర్థి మాధవి, ఎంపీటీసీలు అభ్యర్థులు ఈ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత రెండేళ్ల కూటమి ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పంచాయతీల ప్రగతి కోసం పెద్ద ఎత్తున నిధులను తీసుకువచ్చి పనులు పూర్తి చేశామని చెప్పారు. ముఖ్యంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక సహాయ సహకారాలతో గ్రామీణ ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టామని గుర్తుచేశారు. ఈ పంచాయతీ పరిధిలో సుదీర్ఘ కాలంగా ఉన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా తమ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని, త్వరలోనే ఇంటింటికీ తాగునీరు అందిస్తామని స్థానికులకు భరోసా ఇచ్చారు. దే సమయంలో గత వైసిపి ప్రభుత్వంపై ఎమ్మెల్యే తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో పంచాయతీ రాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని, గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులను కూడా పక్కదారి పట్టించి అభివృద్ధిని కుంటువరిచారని మండిపడ్డారు. అలాంటి ప్రజావ్యతిరేక శక్తులకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గ్రామాల స్వయంసంవృద్ధి, నిరంతర అభివృద్ధి సాధ్యం కావాలంటే కూటమి మద్దతు ఇస్తున్న ఎంపీటీసీ అభ్యర్థులను, జడ్పిటిసి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

ఎన్నికలు జరుగుతుంటే రంగయ్య ఓటమి భయంతో ఇంటికే పరిమితమయ్యాడు..ఎమ్మెల్యే అమిలినేని













- 50,00,000 రూపాయల స్వంత నిధులతో కళ్యాణమంటపం నిర్మాణం చేస్తాం
- 2028 మార్చి నాటికి బీటీపీ పూర్తి చేసి నీళ్లు ఇస్తామని మా ముఖ్యమంత్రి ఇరిగేషన్ క్యాలెండర్ ఇచ్చారు..
- కృష్ణా జలాలు అందించి ఈ ప్రాంతాన్ని గోదావరిని తలపించేలా అభివృద్ధి చేస్తా..
- తెలుగు తమ్ముళ్ల గర్జనతో దద్దరిల్లిన వేపలపర్తి
- భారీ జనసందోహంతో కూటమి జడ్పీటీసీ అభ్యర్థి పాలబండ్ల శ్రీరాములు,
- ఎంపీటీసీ అభ్యర్థుల ఎన్నికల ప్రచార రోడ్ షో చేపట్టిన ఎమ్మెల్యే అమిలినేని
- అడుగడుగున పూలవర్షంతో ఘన స్వాగతం పలికిన తెలుగు తమ్ముళ్లు
- వైసీపీ పార్టీ కాదు నిజంగానే గొడ్డలి పార్టీ..కులాల మధ్య చిచ్చులు పెట్టి ఓట్లు పొందాలనుకుంటోంది..ఎమ్మెల్యే అమిలినేని
- బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలు అభివృద్ధికి సహకరించండి
- కూటమి జడ్పీటీసీ అభ్యర్థి పాలబండ్ల శ్రీరాములు, ఎంపీటీసీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించండి..

కళ్యాణదుర్గం నియోజకవర్గం, కదిలించే వార్త, నవంబర్ 02:

నిన్నటి రోజున మున్సిపాలిటీ ఎన్నికలు జరుగుతుంటే వైసీపీ సమన్వయకర్త రంగయ్య ప్రజల నుంచి కూటమి అభ్యర్థులకు వచ్చిన స్పందన చూసి ముందుగానే ఓటమిని గ్రహించి ఇంటికెళ్లి దుప్పటి కప్పుకున్నాడని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.. ప్రజల మధ్య చిచ్చులు పెట్టి గొడవలు సృష్టించడమే వైసీపీ పార్టీ నినాదమని అలాంటి వైసీపీ పార్టీకి గొడ్డలి పార్టీ పేరే కరెక్టని, మన మధ్య చిచ్చులు పెట్టి ఓట్లు వేయించుకోవాలని చూస్తోందని ఎట్టి పరిస్థితుల్లో కూడా అలాంటివి నమ్మి గొడ్డలి పార్టీకి ఓటు వేయొద్దని తప్పకుండా కూటమి జడ్పీటీసీ అభ్యర్థి పాలబండ్ల శ్రీరాములు, 12 మంది ఎంపీటీసీ అభ్యర్థుల సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు..నేడు బ్రహ్మసముద్రం మండలం వేపలపర్తి గ్రామంలోని రంగనాథ స్వామి ఆలయం నుంచి జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల ఎన్నికల ప్రచార రోడ్ షోకు పోటెత్తిన వసుపు సైనికులు అడుగడుగున పూలవర్షం కురిపించగా భారీ జనసందోహం మధ్య రోడ్ షో నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ వైసీపీ పార్టీలోని నాయకులు ఆరాచకాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తున్నారని, తిరిగి అలాంటి వారికి ఓటు వేస్తే అభివృద్ధి ఆగిపోతుందని ప్రజలు గమనించి ఓటు వేయాలని, ఇప్పటికి ప్రధాని నరేంద్ర మోదీ , రాష్ట్ర ముఖ్యమంత్రి, అన్నదాత సుఖీభవ నగదు రైతుల ఖాతాల్లోకి జమచేయడం జరిగిందని, రైతులను ఎప్పటికప్పుడు ఆదుకునే నాయకుడు చంద్రబాబు నాయుడు గారని, 2018లో నాడు టీడీపీ ప్రభుత్వంలో భూమిపూజ చేసి పనులు మొదలు పెడితే 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చాక కనీసం రైతులకు భూమి పరిహారం చెల్లించకుండా ఒక గంప మట్టి కూడా తీయలేదని, కేవలం ఇక్కడ ఉన్న మంత్రి మాటలు చెప్పి దోచుకుని వెళ్లిందన్నారు. మన కళ్యాణదుర్గం గడ్డపైకి కృష్ణా జలాలు తీసుకురావడానికి మా సంస్థ దాదాపు 9 నుంచి 10 కోట్లు ఖర్చు చేసి నీళ్లను తీసుకువచ్చామని, 2028 నాటికి నియోజకవర్గంలోని 140 చెరువులకు నీటితో నింపుతామని తద్వారా భూగర్భ జలాలు పెరిగి మన ప్రాంతాన్ని గోదావరి మాదిరిగా అభివృద్ధి చేస్తామని, బీటీపీ డ్యామ్ వద్ద అభివృద్ధి చేసి అక్కడ వ్యాపారాలు చేసుకునేలా తయారు చేస్తామని, వేపలపర్తిలో 50,00,000 లక్షల రూపాయల స్వంత నిధులతో కళ్యాణమంటపం నిర్మించి ఈ ప్రాంత ప్రజలకు కానుకగా అందిస్తామని, చిన్నారులు బరువైన బ్యాగులు మోసుకుంటూ నడుచుకుంటూ వెలుతుంటే చూసి చలించిపోయి మా సంస్థ వారితో మాట్లాడి వారిని ఒప్పించి 9,10 తరగతులు, ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు కానుకగా 7500 సైకిళ్లు అందిస్తున్నామని తెలిపారు..ఏఒక్కరి మాటలు వినకుండా జడ్పీటీసీ అభ్యర్థి, ఎంపీటీసీ అభ్యర్థులకు ఓటు వేసి అభివృద్ధికి వట్టం కట్టాలని ఓటర్లను అభ్యర్థించారు.

అక్రమ మద్యం కలిగి ఉన్న వ్యక్తి అరెస్టు. తెనాలి,





నవంబర్ 02 (కదిలించే వార్త)

స్థానిక సంస్థల ఎలక్షన్ నేపథ్యంలో దుగ్గిరాల మండలం ఈమని గ్రామ నివాసి మన్నవ శ్రీకాంత్ ను తెనాలి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సిఐ బి నయనతార మరియు తన సిబ్బందితో కలిసి అక్రమ మద్యం కలిగి ఉన్న వ్యక్తిని అరెస్టు చేయడం జరిగినది. మరియు దుగ్గిరాల మండలంలోని పాత కేసులో ఉన్న నలుగురు ముద్దాయిలను దుగ్గిరాల తహసిల్దార్ మరియు మండల మేజిస్ట్రేట్ వద్ద బైండోవర్ చేయడం జరిగినది కొండూరు మాణిక్యరావు, కొండూరు సాంబయ్య, కంఠంరాజు కొండూరు, చిలువూరికి చెందిన చిలువూరి రాంబాబు, దుగ్గిరాలకు చెందిన ముత్యాల వెంకటేశ్వరమ్మ ను బైండవర్ చేశారని తెనాలి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ బి నయనతార తెలియజేశారు.

పోతుకుంట, రావులచెరువులో ఎన్డీఏ అభ్యర్థులతో కలిసి ఎన్నికల ప్రచారంలో మంత్రి సత్యకుమార్ యాదవ్











-గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పరుగులు పెట్టాలంటే స్థానిక సంస్థల్లో కూటమికే మద్దతివ్వండి
-సైకిల్, కమలం గుర్తులపై ఓటేసి కూటమి అభ్యర్థులను గెలిపించండి
-ప్రతి గ్రామానికీ రహదారి.. ప్రతి ఇంటికీ తాగునీరు.. ఇదే కూటమి ప్రభుత్వ లక్ష్యం
-గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మార్చేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది
-అభివృద్ధి మా అజెండా.. సంక్షేమం మా నిబద్ధత.. ప్రజల ఆశీర్వాదమే మా బలం
-గతంలో వైసిపి దౌర్జన్యాలు.. కబ్జాలు.. కమిషన్లు.. నేడు అభివృద్ధి, సంక్షేమమే మా లక్ష్యం...
-మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ప్రశాంతంగా ఓటేశారు.. వైసీపీకి ప్రజల తీర్పు అర్థమైంది..
-దౌర్జన్యాల ధర్మవరం నుంచి అభివృద్ధి ధర్మవరం దిశగా.. ప్రజల ఆశీర్వాదం కోరుతున్నాం
-రౌడీయిజం, బెదిరింపులకు కూటమి ప్రభుత్వం భయపడదు
- మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం రూరల్, కదిలించే వార్త, నవంబర్ 02:--

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ధర్మవరం నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు మద్దతుగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యాశాఖ మంత్రి, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ సోమవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ధర్మవరం రూరల్ మండలంలోని పోతుకుంట, రావులచెరువు గ్రామాల్లో స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ధర్మవరం రూరల్ మండల జడ్పీటీసీ స్థానానికి తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేస్తున్న భీమినేని శ్వేత, పోతుకుంట ఎంపీటీసీ స్థానానికి భారతీయ జనతా పార్టీ తరఫున పోటీ చేస్తున్న అంగజాల రాజు, రావులచెరువు ఎంపీటీసీ స్థానానికి తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేస్తున్న బీదల ఈరాదేవిలకు మద్దతుగా మంత్రి ప్రజలను కలుసుకున్నారు. అభ్యర్థులకు కేటాయించిన సైకిల్, కమలం గుర్తులపై ఓటు వేసి తమ మద్దతు తెలియజేయాలని కోరారు.

-ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు.. ప్రజల తీర్పు కీలకం..

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ధర్మవరంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రశాంతమైన వాతావరణంలో మున్సిపల్ ఎన్నికలు జరిగాయని తెలిపారు. ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని పేర్కొన్నారు. ఎన్నికల అనంతరం వైఎస్సార్సీపీ రాజకీయ పరిస్థితిపై తీవ్ర విమర్శలు చేస్తూ, ఆ పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ఫలితాలపై ముందుగానే ఒక అంచనాకు వచ్చి, పులివెందులకు వెళ్లిపోయారని వ్యాఖ్యానించారు. ప్రజల తీర్పు ఎలా ఉండబోతోందో అర్థం కావడంతోనే ఆయన మొహం చాటేశారని విమర్శించారు.

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రజల్లో భయాందోళనలు సృష్టించేందుకు ప్రయత్నించినట్లుగానే, ఈ నెల 5న జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లోనూ వైఎస్సార్సీపీ తప్పుడు ప్రచారాలు, అసత్య కథనాలతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తోందని మంత్రి ఆరోపించారు. గతంలో ఏం చేశారో, భవిష్యత్తులో ఏం చేయబోతున్నారో ప్రజలకు వివరించకుండా కేవలం ఆరోపణలు, విమర్శలతోనే ప్రచారం సాగించడం సరికాదన్నారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని, తమ నిర్ణయాన్ని ఓటు ద్వారా వెల్లడిస్తారని పేర్కొన్నారు.

-గ్రామీణ ప్రాంతాల్లో దౌర్జన్యాలకు తావులేదు...

గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల సందర్భంగా కొందరు వ్యక్తుల ద్వారా భయాందోళనలు సృష్టించి, దౌర్జన్యాలకు పాల్పడే ప్రయత్నాలు జరుగుతున్నాయని మంత్రి ఆరోపించారు. తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. కూటమి అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలను బెదిరించడం లేదా ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించడం వంటి చర్యలను సహించబోమని స్పష్టం చేశారు. ఎక్కడైనా ఎన్నికల సమయంలో దౌర్జన్యాలకు పాల్పడితే చట్టప్రకారం తగిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తమ ప్రభుత్వం ప్రజలకు ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించడానికే ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామీణ ప్రాంతాల్లోనూ ప్రజలు ఎలాంటి భయాందోళనలు లేకుండా తమ పనులు చేసుకునే పరిస్థితులు కల్పించడమే లక్ష్యమని తెలిపారు.

-ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాల అమలు...

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత రెండున్నర సంవత్సరాలుగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సంక్షేమ పథకాలను అందిస్తోందని మంత్రి వివరించారు. సామాజిక భద్రతా పెన్షన్లను రూ.3,000 నుంచి రూ.4,000కు పెంచడం, దివ్యాంగులకు రూ.6,000 పెన్షన్ అందించడం, పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి రూ.15,000 పెన్షన్ అందించడం వంటి చర్యలను ప్రస్తావించారు. అలాగే ఉచిత రేషన్ వంపిణీ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అర్హులైన ప్రతి బిడ్డకు తల్లికి వందనం పథకం, నేతన్నలకు రూ.25,000 ఆర్థిక సహాయం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల ద్వారా వివిధ వర్గాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు.

గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా వచ్చిన ఆర్థిక భారాన్ని అధిగమిస్తూ, రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు కృషి చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా సహకారం అందుతోందని పేర్కొన్నారు.

-గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం...

ధర్మవరం నియోజకవర్గ గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ అందించకపోవడంతో జల్ జీవన్ మిషన్ కింద కేంద్రం మంజూరు చేసిన సుమారు రూ.43 కోట్ల పనులు నత్తనడకన సాగి, చివరకు నిలిచిపోయాయని వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పనులను తిరిగి ప్రారంభించామని తెలిపారు. జల్ జీవన్ మిషన్ 2.0 కింద అదనంగా మరో రూ.15 కోట్ల నిధులను తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టామని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ తాగునీరు అందించే లక్ష్యంతో పనులను ముందుకు తీసుకెళ్తున్నామని వెల్లడించారు.

-అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు అందించడమే లక్ష్యం...

గత ప్రభుత్వ హయాంలో గృహ నిర్మాణ పథకాల అమలులో అవకతవకలు జరిగాయని మంత్రి విమర్శించారు. జగనన్న కాలనీల పేరుతో ఇళ్ల కేటాయింపుల్లో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. గతంలో మంజూరైన గృహ నిర్మాణ పథకాలను సమీక్షించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా ఇల్లు అవసరమైన అర్హులైన కుటుంబాలను గుర్తించి గృహ నిర్మాణ సదుపాయం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

-దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న గ్రామాలకు రహదారులు...

గ్రామీణ ప్రాంతాల్లో దశాబ్దాలుగా రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నామని మంత్రి తెలిపారు. కత్తేకొట్టాల, బత్తాపురం తండా వంటి ప్రాంతాలతో పాటు చింతలపల్లి, వసంతపురం, చిగిచెర్ల, ముక్కనేసనపల్లి తదితర గ్రామాల్లో రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు తీసుకొచ్చామని, ఇప్పుడు పల్లె పండుగ 2.0 ద్వారా మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని తెలిపారు. రహదారులు, తాగునీరు, ఇతర మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.

-సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు...

ధర్మవరం నియోజకవర్గాన్ని కరువు ప్రభావం నుంచి బయటకు తీసుకువచ్చి, ఉద్యాన పంటల అభివృద్ధికి అనువైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ప్రణాళికలో భాగంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు. ప్రతి ఎకరాకు సాగునీరు అందించే లక్ష్యంతో వివిధ సాగునీటి ప్రాజెక్టులు, అనుసంధాన ప్రతిపాదనలను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. గతంలో లేని విధంగా పీబీఆర్ రైట్ కెనాల్, హెచ్ఎల్సీ ద్వారా నీటిని తీసుకొచ్చి గ్రామీణ ప్రాంతాలకు అందించగలిగామని చెప్పారు. హెచ్ఎన్ఎస్ఎస్ 276వ కిలోమీటర్ నుంచి పీబీఆర్ రైట్ కెనాల్ 67వ కిలోమీటర్ వరకు ఇంటర్‌లింకింగ్ ప్రతిపాదనకు డీపీఆర్ సిద్ధమైందని, అనుమతుల దిశగా చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు. ఈ ప్రతిపాదన అమలైతే ధర్మవరం రూరల్ ప్రాంతంలోని 17 చెరువులను నింపుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. చిత్రావతి జలాశయానికి సంబంధించిన వరద జలాలను లిఫ్ట్ చేసి అవసరమైన ప్రాంతాలకు తరలించే ప్రతిపాదనలను కూడా పరిశీలిస్తున్నామని చెప్పారు. తాడిమర్రి, బత్తలపల్లి ప్రాంతాల్లో ఏటా ఎదురయ్యే నీటి కొరతకు శాశ్వత పరిష్కారం చూపేలా ఈ ప్రతిపాదనలను గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ప్రణాళికలో చేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారితో పాటు సంబంధిత శాఖ మంత్రులతో చర్చించినట్లు తెలిపారు.

ముదిగుబ్బ ప్రాంతంలో హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా స్లూయిజ్‌లు తెరిచి చెరువులను నింపుతున్నామని, దీనివల్ల అక్కడి రైతాంగానికి ప్రయోజనం కలుగుతోందని పేర్కొన్నారు.

-స్థానిక సంస్థల్లో కూటమి ప్రజాప్రతినిధులు ఉంటేనే అభివృద్ధికి వేగం...

స్థానిక సంస్థల ఎన్నికల ప్రాధాన్యతను వివరిస్తూ, గ్రామాల అభివృద్ధికి జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్‌ల పాత్ర ఎంతో ముఖ్యమని మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు తెలిపారు. గత రెండేళ్లలో స్థానిక సంస్థల స్థాయిలో సమన్వయ లోపాలు, అభివృద్ధి పనులకు ఎదురైన ఆటంకాల కారణంగా అనేక కార్యక్రమాలు ఆశించిన వేగంతో ముందుకు సాగలేకపోయాయని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో ప్రజల మద్దతుతో ఎన్నికైన ప్రతినిధులు ఉంటే గ్రామాల అవసరాలను త్వరగా గుర్తించి, నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. అందుకే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను గ్రామీణ అభివృద్ధికి కీలకమైనవిగా భావించాలని ప్రజలకు వివరించారు.

ధర్మవరం నియోజకవర్గంలో తాడిమర్రి జడ్పీటీసీ స్థానానికి దేవర రాము, ముదిగుబ్బ జడ్పీటీసీ స్థానానికి గొడ్డుమర్రి ఆది నారాయణ బీజేపీ తరఫున కమలం గుర్తుపై పోటీ చేస్తున్నారని తెలిపారు. ధర్మవరం రూరల్ జడ్పీటీసీ స్థానానికి భీమినేని శ్వేత, బత్తలపల్లి జడ్పీటీసీ స్థానానికి జక్కంపూటి స్వరూప రాణి కూటమి తరఫున పోటీ చేస్తున్నారని ప్రస్తావించారు. నియోజకవర్గంలోని వివిధ స్థానాల్లో టీడీపీ, బీజేపీ, జనసేన అభ్యర్థులు ఆయా పార్టీల గుర్తులపై పోటీ చేస్తున్నారని తెలిపారు.

-ధర్మవరానికి గత అపఖ్యాతి తొలగించి అభివృద్ధి గుర్తింపు తీసుకొస్తాం...

గతంలో ధర్మవరం నియోజకవర్గంలో భయాందోళనలు, దౌర్జన్యాలు, కబ్జాలు, అక్రమ వసూళ్లకు సంబంధించిన పరిస్థితులు ఉండేవని మంత్రి విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేకాట, మట్కా, రూ.10 దందా వంటి అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రజలు ప్రశాంతంగా తమ పనులు చేసుకునే వాతావరణాన్ని కల్పించడమే తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. గతంలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులకు, ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులకు మధ్య తేడాను ప్రజలు గమనిస్తున్నారని మంత్రి అన్నారు. గతంలో కబ్జాలు, కమిషన్ల ఆరోపణలు వినిపించేవని, ఇప్పుడు అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఫ్లైఓవర్లు, హ్యాండ్లూమ్ క్లస్టర్, మెడికల్ కాలేజీ వంటి ప్రాజెక్టులతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ రహదారులు, తాగునీరు, సాగునీటి సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని వివరించారు. ధర్మవరం నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి, సంక్షేమం, ప్రశాంతమైన వాతావరణం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ అభిప్రాయాన్ని వెల్లడించాలని మంత్రి కోరారు. కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పోతుకుంట, రావులచెరువు గ్రామాల ప్రజలు జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతు తెలపాలని, పోతుకుంట ఎంపీటీసీ అభ్యర్థి అంగజాల రాజుకు కమలం గుర్తుపై, ధర్మవరం రూరల్ జడ్పీటీసీ అభ్యర్థి భీమినేని శ్వేత, రావులచెరువు ఎంపీటీసీ అభ్యర్థి బీదల ఈరాదేవికి సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని మంత్రి కోరారు. ధర్మవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి చెందిన, ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కూటమి నాయకత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా తెలిపారు.

బత్తలపల్లి మండల కేంద్రంలో ఎన్డీఏ అభ్యర్థులకు మద్దతుగా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎన్నికల ప్రచారం







-సైకిల్ గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి

-బత్తలపల్లి సమగ్ర అభివృద్ధికి ఎన్డీఏ అభ్యర్థులకు మద్దతివ్వండి -- మంత్రి సత్యకుమార్

-ప్రజల వద్దకు వెళ్లి కూటమి అభ్యర్థులకు ఓట్లు అభ్యర్థించిన మంత్రి సత్యకుమార్

-కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ మంత్రి ఎన్నికల ప్రచారం

బత్తలపల్లి, కదిలించే వార్త, నవంబర్ 02:--

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ధర్మవరం నియోజకవర్గంలోని బత్తలపల్లి మండలంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు మద్దతుగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యాశాఖ మంత్రి, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్, సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బత్తలపల్లి మండల కేంద్రంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు ఎన్డీఏ కూటమి తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులు జక్కంపూటి స్వరూప (జడ్పీటీసీ), పోతక్క (ఎంపీటీసీ-1), మౌనిక (ఎంపీటీసీ-2)తో పాటు స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి మంత్రి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రజలను కలిసి, ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బత్తలపల్లి మండల సమగ్ర అభివృద్ధికి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి కార్యక్రమాల అమలు, స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు కృషి చేయాల్సిన అవసరం ఉందని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయడం, గ్రామాల అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం స్థానిక సంస్థల బాధ్యతల్లో ముఖ్యమైనవని పేర్కొన్నారు. బత్తలపల్లి మండలంలోని గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలుకు జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులు ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేయాలని మంత్రి సూచించారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు ప్రజల భాగస్వామ్యం, ప్రజాప్రతినిధుల చొరవ అవసరమని తెలిపారు. ఎన్డీఏ కూటమి తరఫున పోటీ చేస్తున్న జక్కంపూటి స్వరూప, పోతక్క, మౌనిక అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి తమ మద్దతు తెలియజేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ బత్తలపల్లి మండల ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





ఆంధ్ర అండర్-23 జట్టుకు అనంతపురం క్రికెటర్ మచ్చా దత్త రెడ్డి ఎంపిక

-1675 పరుగులు.. 2 సెంచరీలు.. 14 అర్ధ సెంచరీలు.. 114 సిక్సర్లతో సత్తా

అనంతపురం, కదిలించే వార్త, నవంబర్ 02 :



అనంతపురం జిల్లాకు చెందిన యువ రంజీ క్రికెటర్ మచ్చా దత్త రెడ్డి మరోసారి తన సత్తా చాటుకున్నారు. అద్భుతమైన బ్యాటింగ్, వికెట్ కీపింగ్ ప్రదర్శనతో ఆకట్టుకున్న ఆయనను ఆంధ్ర అండర్-23 రాష్ట్ర జట్టుకు ఎంపిక చేశారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-23 ఇంటర్‌జోనల్, అంతర్‌జిల్లా పోటీల్లో ప్రతిభ కనబరిచిన దత్త రెడ్డి ఈ అవకాశాన్ని దక్కించుకున్నారు.

-ఒకే సీజన్‌లో 1675 పరుగులు

క్రికెట్ సీజన్‌లో మచ్చా దత్త రెడ్డి బ్యాటింగ్‌లో అసాధారణ ప్రదర్శన కనబరిచారు. మొత్తం 1675 పరుగులు సాధించి, 2 సెంచరీలు, 14 అర్ధ సెంచరీలు నమోదు చేశారు. సీనియర్ ఆంధ్ర ఇంటర్‌జోనల్ పోటీల్లో సెంచరీతో పాటు 161 పరుగులు సాధించి తన బ్యాటింగ్ సామర్థ్యాన్ని చాటుకున్నారు. అదేవిధంగా ఈ సీజన్‌లో 114 సిక్సర్లు బాదిన దత్త రెడ్డి ఆంధ్ర క్రికెట్‌లో అరుదైన రికార్డు నమోదు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. బ్యాటింగ్‌తో పాటు వికెట్ కీపింగ్‌లోనూ స్థిరమైన ప్రదర్శన చేస్తూ ఆంధ్ర వికెట్ కీపర్లలో తన స్థానాన్ని బలపరుచుకున్నారు.

-అండర్-12 నుంచి అండర్-23 వరకు ఆంధ్రకు ప్రాతినిధ్యం

మచ్చా దత్త రెడ్డి ఇప్పటికే అండర్-12, అండర్-16, అండర్-19, అండర్-23 విభాగాల్లో ఆంధ్ర రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీజజ×) ఆధ్వర్యంలోని నేషనల్ క్రికెట్ అకాడమీ (బీజూా) శిక్షణకు కూడా ఎంపికయ్యారు. ఆంధ్ర రాష్ట్ర జట్టుకు అనేక సంవత్సరాలుగా ప్రాతినిధ్యం వహిస్తూ కీలక సందర్భాల్లో తన బ్యాటింగ్‌తో జట్టు విజయాల్లో భాగస్వామిగా నిలిచారు. ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ూూూా)లో తుంగభద్ర వారియర్స్ జట్టుకు వైస్ కెప్టెన్‌గా కూడా వ్యవహరించారు.

-అనంతపురంలో ఆంధ్ర--అస్సాం పోరు

ఆంధ్ర అండర్-23 జట్టు తదుపరి పోరులో అస్సాం జట్టుతో తలపడనుంది. నవంబర్ 3 నుంచి 6వ తేదీ వరకు అనంతపురంలోని =ణు మైదానంలో నాలుగు రోజుల మ్యాచ్ జరగనుంది. స్వస్థలంలోనే ఆంధ్ర అండర్-23 జట్టుకు మచ్చా దత్త రెడ్డి ప్రాతినిధ్యం వహించనుండటంతో స్థానిక క్రికెట్ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. అభినందనలు

మచ్చా దత్త రెడ్డి ఆంధ్ర అండర్-23 రాష్ట్ర జట్టుకు ఎంపిక కావడం పట్ల =ణు ప్రోగ్రామ్ డైరెక్టర్ మంచో ఫెర్రర్, జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనాథ్, కార్యదర్శి శ్రీధర్, సీనియర్ క్రికెటర్లు, అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ఆంధ్ర క్రికెట్‌కు, అనంతపురం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల విధులలో ఉన్న పిఓలు ఏపీవోలు ఓపిఓలు ఈనెల 04 వ తారీకు ఉదయం 6:00 కల్లా సంబంధిత మండలాల పంపిణీ కేంద్రాలకు చేరుకోవాలి....

- జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



పుట్టపర్తి, కదిలించే వార్త, నవంబర్ 02:

జడ్పిటిసి మరియు ఎంపీటీసీ ఎన్నికల విధులలో ఉన్న పిఓలు ఏపీవోలు ఓపిఓలు ఈనెల 04 వ తారీకు ఉదయం 6:00 కల్లా సంబంధిత మండలాల పంపిణీ కేంద్రాలకు చేరుకొని ఎన్నికల విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ జడ్పిటిసి మరియు ఎంపీటీసీ ఎన్నికలపై సంబంధిత అధికారులతో సమీక్షించి పలు ఆదేశాలు జారీ చేశారు. నవంబర్ 5న పోలింగ్ నేపథ్యంలో ఈ నెల 04న పిఓలు ఓపిఓలు ఏపీవోలు ఉదయం 6:00 కల్లా పంపిణీ కేంద్రాలకు చేరుకొని ఎన్నికల విధులలో పాల్గొనాలని అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.

మున్సిపాలిటీ ఎన్నికల కౌంటింగ్ కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలి.

-తాడిపత్రిలో మున్సిపాలిటీ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ ని.విష్ణుచరణ్..

అనంతపురం, కదిలించే వార్త, నవంబర్ 02 :

– ఈనెల మూడవ తేదీన నిర్వహించే మున్సిపాలిటీ ఎన్నికల కౌంటింగ్ కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ని.విష్ణుచరణ్ ఆదేశించారు. సోమవారం తాడిపత్రి పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి లోటుపాట్లు లేకుండా లేకుండా మున్సిపాలిటీ ఎన్నికల కౌంటింగ్ కోసం ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రంలో పదివేల ఎకరాల్లో ఔషధ మొక్కల సాగుకు కృషి :







-ఏపీఎంపిబి బోర్డు సీఈవో ఆవుల చంద్రశేఖర్ వెల్లడి

-అనంత, సత్యసాయి జిల్లాల కలెక్టర్లతో సమీక్షా సమావేశం

అనంతపురము, పుట్టపర్తి, కదిలించే వార్త, నవంబర్ 2 :

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో 10 వేల ఎకరాల్లో ఔషధ మొక్కల సాగుకు కృషి సాగిస్తున్నట్లు ఏపీ ఔషధ, సుగంధ మొక్కల బోర్డు ముఖ్య కార్యనిర్వహణాధికారి (సిఈవో) ఆవుల చంద్రశేఖర్ వెల్లడించారు. ఇందుకోసం అనంతపురము, శ్రీ సత్యసాయి, కర్నూలు జిల్లాలను మొదటి క్లస్టర్ గా, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, అనకాపల్లి జిల్లాలను రెండో క్లస్టర్ గా రూపొందించమన్నారు. ఔషధ మొక్కల సాగుకు భూముల ఎంపిక, నీటి లభ్యత తదితర అంశాలను పరిశీలించేందుకు సోమవారం అనంతపురము, శ్రీ సత్యసాయి జిల్లాల్లో సీఈవో పర్యటించారు. అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఛాంబర్ లో ఉదయం నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా ఉద్యానశాఖ అధికారి ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు. పుట్టపర్తి లోని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సాయంత్రం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తో పాటు, జిల్లా అటవీశాఖ అధికారి చక్రపాణి డివిజనల్ అటవీశాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కృష్ణయ్య, జిల్లా ఉద్యాన శాఖ ఉపసంచాలకులు కే జయకుమార్ బాబు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ విజయ ప్రసాద్, జిల్లా సిరికల్చర్ సంయుక్త సంచాలకులు శోభారాణి తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో ఔషధ మొక్కల పెంపుకోసం అనువైన భూములను గుర్తించాలని ఆయా కలెక్టర్లు సంబంధిత అధికారులకు సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని కోరారు. శ్రీ సత్యసాయి జిల్లాలో మూడువేల ఎకరాలు, అనంతపురం జిల్లాలో మూడున్నర వేల ఎకరాలు సిద్ధం చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఏపీఎంఏపి బోర్డు సీఈవో ఆవుల చంద్రశేఖర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ పథకాలను సమన్వయం చేసుకుని రాష్ట్రంలో ఔషధ మొక్కల సాగు విస్తీర్ణం పెంచడానికి కృషి సాగిస్తున్నామన్నారు. ప్రధానంగా అశ్వగంధ, సిందోర, తులసి, ఉసిరి, మునగ, పిప్పల్లు, శతవరి, గంధవు చెక్క, అర్జున చెట్టు, నన్నారి వంటి మొక్కల సాగును ప్రోత్సహిస్తున్నామన్నారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కార్యదర్శి వీరపాండ్యన్, జాయింట్ సెక్రటరీ, ఆయుష్ డైరెక్టర్ రోణంకి గోపాలకృష్ణ ఆదేశాల మేరకు, విస్తృత పర్యటన, లోతైన అధ్యయనం చేస్తున్నామన్నారు. మొక్కల సాగుతో పాటు మార్కెటింగ్, విలువ ఆధారిత సేవలను సమన్వయం చేస్తున్నామన్నారు. అలాగే విద్యార్థుల్లో పౌష్టికాహార లోపం తలెత్తకుండా ప్రభుత్వాలు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాయని ఆవుల చంద్రశేఖర్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పోషణ్ వాటిక కార్యక్రమం మంచి ఫలితాలను అందిస్తోందన్నారు. వంటిల్లు మొదలు అంగన్వాడీ కేంద్రాలు, విద్యాలయాల ప్రాంగణాల్లో ఔషధ మొక్కల వినియోగంతో మరింత మెరుగైన ఆరోగ్యం సాధ్యమన్నారు. ఔషధ మొక్కలు, సుగంధద్రవ్యాల గురించి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యాలయాల ప్రాంగణాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఇళ్లవద్ద సేంద్రియపద్ధతిలో పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, ఔషధ మొక్కలను పెంచే ఒక చిన్నతోట ఎంతో మార్పును తీసుకొస్తున్నదన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా అటవీశాఖాధికారిగా పనిచేసిన తనకు ఈ ప్రాంతం ఎప్పటికీ గుర్తుంటుందన్నారు. పాఠశాలలు, కళాశాలల ప్రాంగణంలో పోషకాహార, ఔషధ మొక్కల పెంపకానికి నిధుల మంజూరుకు కృషి చేస్తానన్నారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా, సమగ్ర వికాసానికి ప్రభుత్వం తోడ్పడుతోందని సిఈఓ ఆవుల చంద్రశేఖర్ ప్రశంసించారు. విద్యాలయాలు, అంగన్వాడీల ప్రాంగణాల్లో పోషణ్ వాటిక ద్వారా తాజా పోషకాహారం, స్థానికంగా పండించిన తాజా, రసాయన రహిత (ఆర్గానిక్) కూరగాయలు, పండ్లు అందుబాటులో వుండేలా కృషి చేయాలన్నారు. మహిళలు, పిల్లల్లో విటమిన్లు, ఖనిజ లవణాల లోపాన్ని తగ్గించడానికి ఇది సహాయపడుతుందన్నారు. సేంద్రియ పద్ధతులతో, ప్రకృతి సిద్ధమైన ఎరువులతో, తక్కువ ఖర్చుతో కూడిన తోటవనిని ప్రోత్సహిస్తాయన్నారు. తాజా ఆహారం కోసం బయటి మార్కెట్‌పై ఆధారపడకుండా, స్థానిక సమాజాలను స్వయంసమృద్ధిగా మారుస్తాయన్నారు. ఔషధ మొక్కలు పెరిగి పోషణతో పాటు, ఆరోగ్యాన్ని పెంపొందించేలా, మూలికలైన తులసి, అలోవెరా, పంటివాటిని పెంచుతారన్నారు. ఈ చొరవ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో, ముఖ్యంగా గురుకుల పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహార భద్రతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. లండన్ మహానగరంలోని బ్రిటన్ పార్లమెంట్ హాల్ లో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారి అంతర్జాతీయ అవార్డు అందుకున్న సిఈవో ఆవుల చంద్రశేఖర్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710